



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 2 జులై 2025 పేజీలు 12

### కన్నుల పండువగా ...
# ఎల్లమ్మ జమదగ్ని లగ్గం

- పట్టువస్త్రాలు సమర్పించిన ప్రభుత్వం
- బల్కంపేటకు తరలివచ్చిన భక్తజనం
- దైవ సేవలో నిమగ్నమైన అధికార యంత్రాంగం





అమీర్ పేట,మేజర్ న్యూస్: వేదమంత్రాలు మంగళవాయి ద్యాలు ..డప్పు చప్పుళ్ళు.. శివసత్తుల ఆటలు..భక్త జనుల జయజయ ధ్వానాల నడుమ బల్కంపేట ఎల్లమ్మ జమదగ్ని మహర్షి లగ్గం కన్నుల పండువగా జరిగింది. దేవాలయంలో పాటు పరిసర ప్రాంతాలు అందమైన అలంకరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని కళ్ళకు కట్టాయి.అంబరాన్ని అంటే సంబరాలతో బల్కంపేటతో పాటు పరిసర ప్రాంతాలు మంగళవారం సందడిగా మారాయి.ప్రభుత్వం తరపున మంత్రులు పొన్నం ప్రభాకర్ ,కొండా సురేఖలు అమ్మ వారి కల్యాణా నికి పట్టువస్త్రా లను సమర్పించారు. జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, సనత్ నగర్ నియోజ కవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ఉత్సవాలకు హాజరై భక్తి శ్రద్ధలతో కల్యాణోత్సవంలో పాలుపం చుకు న్నారు.భక్త జనులు కూడా ఊరు వాడ ఏకమైందా

మిగతా 2లో

### నియోజకవర్గంలోని అన్ని చెరువులను
# అభివృద్ధి చేస్తున్నాం

**చెరువుల సుందరీకరణ పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ**



మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువులను అభివృద్ధి చేస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ, %×+ఖూ, ఎణఖీజ% బ్యాంక్ ల వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని నాయనమ్మ కుంట సుందరికరణ పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,ఇరిగేషన్ అధికారుల తో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు..అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు.నెక్సస్ సెలెక్ట్ మాల్స్ అధికారులు మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డీఈ నళిని , ఏఈ పావని ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ట, , కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు లో పాల్గొన్నారు.



# వరదనీటి సమస్య పరిష్కారం కోసం అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటన

ఎల్బీనగర్ మేజర్ న్యూస్ ప్రతినిధి: వరదనీటి సమస్య పరిష్కారం కోసం వాటర్ వర్క్స్, ఇరిగేషన్,ఇంజనీరింగ్ అధికారులచే కలిసి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నాగోల్ డివిజన్ లో పర్యటించారు. ఈ మేరకు మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప కాలనీలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు. కాలనీవాసులు డ్రైనేజీ,రోడ్ల సమస్యల గురించి ఎమ్మెల్యే కు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గతంలో పై నుండి వచ్చే వరదనీటి సమస్యల కోసం ఈ కాలనీల ద్వారా బాక్స్ డ్రైన్స్ వేయడం జరిగింది. ఈ బాక్స్ డ్రైన్స్ నిర్మాణం వల్ల కాలనీ మునిగిపోయే ప్రమాదం నుంచి తప్పించబడింది. దీనికి అనుగుణంగా బండ్లగూడ చెరువు తూము కారణంగా పై నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని నాలాల ద్వారా మూసికి పంపడం జరుగుతుందన్నారు. ఇక్కడ డ్రైనేజీ సమస్యలు ఏర్పడడం కారణంగా సంబంధించిన అధికారుల చే మాట్లాడుతూ,కాలనీ సాసర్ వల్ల ఉండడం వల్ల ఇరువైపు ఉన్న ఇండ్లలోకి డ్రైన్స్ నీరు రావడం వస్తుంది. నూతన డ్రైన్స్ నిర్మాణ పనుల్లో సక్రమంగా చూసుకొని నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టలని అధికారుల ఆదేశించారు. పనులు పూర్తి అయ్యాక నూతన రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, చెరువులో పేరుకుపోయిన సిల్ట్ తీయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులు యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభం అవుతున్నాయని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ పనుల్లో భాగంగా ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు రమేష్ బాబు, శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, సతీశ్ కాలనీవాసులు నర్సింహాచారి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# నగర పరిధిలోని మాస్టర్ మైండ్స్ కళాశాలలో రక్త దాన శిబిరం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జాతీయ 77 వ చార్టెడ్ అకౌంట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమీర్ పేట్ లోని మాస్టర్ మైండ్స్ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మామిడి భీమిరెడ్డి పాల్గొని కళాశాల నిర్వాహకులను అభినందించారు. 77వ చార్టెడ్ అకౌంట్ దినోత్సవం పురస్కరించుకొని సీఏ చదువుతున్న విద్యార్థులకు సామాజిక స్పృహ కల్పించడం హర్షనీయమన్నారు. కళాశాల జోనల్ అడ్మిన్ ప్రిన్సిపల్ ఎస్ ఎం వలి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పించేందుకు మాస్టర్ మైండ్స్ కృషి చేస్తుందన్నారు. సామాజిక స్పృహను కల్పించడంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా కార్యక్రమం లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మాస్టర్ మైండ్స్ అమీర్పేట్ బ్రాంచ్ ప్రిన్సిపల్ అశోక్, రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్లు ఆయుబ్ ఖాన్, రమేష్, శ్రీనివాసరావు, జితేందర్ కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా... ఎల్లమ్మ జమదగ్ని లగ్గం





**మొదటి పేజీ తరువాయి :**అన్నట్లుగా తండోప తండాలుగా బల్కంపేటకు తరలివచ్చారు. ఊరు, భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా కొలిచిన వారి కొంగు బంగారం,సిరులనొసుగు కల్పవల్లి అయిన ఎల్లమ్మ కల్యాణాన్ని వీక్షించేందుకు ఆనందోత్సాహాలతో దేవాలయానికి వరుస కట్టారు.దీంతో బల్కంపేటతో పాటు పరిసర ప్రాంతాలన్నీ ఇసుక వేస్తే రాలనంత జనంతో నిండిపోయి పండుగ వాతావరణాన్ని తలపించాయి.అధికార యంత్రాంగం భక్తుల సేవనే దైవ సేవగా భావిస్తూ వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి క్షణం పనిలో నిమగ్నమయ్యాయి.స్థానికులు కూడా తమ ఇంటి పండుగగా భావిస్తూ దూరప్రాంతాల నుంచి వ్యవప్రయాసలు కూర్చి వచ్చే భక్తులకు ప్రసాద వితరణ,నీరు, మజ్జిగ వంటి పానియాలను పంపిణీ చేసి అమ్మవారి అనుగ్రహం కోసం కల్యాణోత్సవంలో భాగస్వాములయ్యారు. దేవతలే దిగి వచ్చి కల్యాణాన్ని దగ్గరుండి జరిపించారా అన్నట్లుగా ఆద్యంతం ఎల్లమ్మ జమదగ్ని మహర్షి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.పుర ప్రముఖులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి : మంత్రి పొన్నం ప్రభాకర్.. ఈ ఏడాది బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాము. నిర్వహణ కోసం ప్రభుత్వం తరపున నిధులను కేటాయించాము. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు, భక్తులతో వందకు పైగా సమీక్షా సమావేశాలను నిర్వహి ంచారు.అమ్మవారి అనుగ్రహంతో కల్యాణోత్సవాలు కన్నుల పండువగా జరగడం ఆనందంగా ఉంది. **రథోత్సవంలో ఆంక్షలు లేకుండా చూడాలి : ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**ఆ నేడు నిర్వహించే ఎల్లమ్మ అమ్మవారి రథోత్సవంలో కూడా ఎలాంటి ఆంక్షలు, ఆటంకాలు లేకుండా జరిగేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.కన్నుల పండువగా కల్యాణోత్సవం జరగడం ఎంతో ఆనందంగా ఉంది.అమ్మవారి దయ భక్త జనులందరిపై ఉండాలి.ప్రజలంతా సంతోషంగా ఉండాలి : టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోట నీలిమలి ఎల్లమ్మ అమ్మవారి అనుగ్రహంతో ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు,అనారోగ్యాలు లేకుండా చూడాలని, పంటలు బాగా పండి ప్రజలు సంతోషంగా ఉండాలి.అన్ని వర్గాల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి వాటికి అనుగుణంగా జాతర నిర్వహించాం.అందుకే అమ్మవారి కళ్యాణం కన్నుల పండుగగా అత్యంత ఘనంగా జరిగింది.

# రంగస్థల నటుడిగా గంజి సత్యనారాయణ సేవలు మరువలేనివి

## లిసత్యనారాయణ జన్మదిన వజ్రోత్సవ వేడుకలలో డాక్టర్ కేవీ రమణ చారి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 1 : ప్రముఖ రంగస్థల నటుడు, దర్శకుడు టీవీ, సినీ నటులు సత్కళాభారతి వ్యవస్థాపక అధ్యక్షులు గంజి సత్యనారాయణ జన్మదిన వజ్రోత్సవ వేడుకల సందర్భంగా సత్కళాభారతి పురస్కారం 2025 జివిఎన్ శాస్త్రికి ప్రధానోత్సవ కార్యక్రమం కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపూర్వ సలహాదారులు, రిటైర్డ్ ఐఏఎస్ డా. కె.వి.రమణ చారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్యనారాయణ రంగస్థల నటుడిగా విలక్షణమైన పాత్రలను ధరించి ప్రేక్షకులను మెప్పించారని కొనియాడారు. అక్కినేని నాటక పరిషత్ అధ్యక్షులు సారిపల్లి కొండలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డా . ఓలేటి పార్వతీశం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ , సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డా. కోట్ల హనుమంత రావు ప్రముఖ రంగస్థల నటులు, దర్శకుడు తడకమళ్ళ రామచంద్రరావు, కిన్నెర సంస్థ కార్యదర్శి మద్దాలి రఘురాం తదితరులు పాల్గొన్నారు. అనంతరం గోవాడ క్రియేషన్స్, హైదరాబాద్ నిర్వహణలో జ్యోతిరాజ్ భీశెట్టి రచన డా. వెంకట్ గోవాడ దర్శకత్వంలో ప్రదర్శించిన అమ్మ చెక్కిన బొమ్మ నాటిక ప్రదర్శన ఆకట్టుకుంది.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవ వేడుకలు



దుండిగల్ మేజర్ న్యూస్ : పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలం వావిలాల్ లో మాజీ యంపిపి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవపీతంగా శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కరుణాకర్, బాల కృష్ణ, నాయకులు వెంకటేష్, ప్రవీణ్, శ్రీశైలం, మల్లేష్, రవి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పద్య నాటకాల ప్రదర్శన



ముషీరాబాద్,మేజర్న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ,కల్పన కళానికేతన్(దొంతి జంగయ్యగౌడ్) 28వ వార్షికోత్సవం పద్యనాటక వేడుకలు త్యాగరాయగానసభలో నిర్వహించారు. శ్రీకృష్ణ తులాభారం పద్యనాటకం ప్రద ర్శించారు. టి.బాబురాజు,మన్నె సర్వేశ్వరరావు, మల్లాది భాస్కర్, సాయిలక్ష్మి చాగంటి, సురభి వెంగమాంబ, మాధవి ఈనాటకంలో నటించారు. శ్రీకృష్ణరాయబారం శయన దృశ్యం పద్యనాటకంను ప్రదర్శించారు. జి.కిశోర్కుమార్,జి.శ్రీనివాస్, దొంతి జంగయ్యగౌడ్ ఈ నాటకంలో పాల్గొన్నారు. డా.నామాచంద్రబాబునాయుడు(సంగీతం),బి.పరమేశ(మేకప్) ,దామోదరం నాగేందర్ పాల్గొన్నారు.డా.ఎంకే రాము, డా.వంశీరామరాజు, డా.జొన్నలగడ్డ జగన్మోహన్రావు,పొన్నం శ్రీనివాసరావు, అరికట్ల వెంకటేశ అతిథులుగా పాల్గొన్నారు. బ్రహ్మం డోలక్,రమణాచారి యాంకర్,సురభి సంతోష్ సెట్స్,సుధీర్ ఫొటోగ్రఫీ సహకారం అందించారు.

# రక్తదాన అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి గీతాంజలి స్కూల్ ఆధ్వర్యంలో చిన్నారులచే నిర్వహించిన రక్తదాన అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలును కాపాడటమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచిది అని అన్నారు... ప్రతి ఒక్కరు కూడా రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అలాగే చిన్ననాటి నుంచి విద్యార్థులకు రక్తదానంపై అవగాహన పెంచుతున్న గీతాంజలి స్కూల్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందించారు...

## వైద్యులు దైవంతో సమానం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వైద్యుల దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన వైద్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు దైవంతో సమానమని సమాజంలో వైద్యులకు ఉండే గౌరవం ఈ పుడమి ఉన్నంతవరకు మొదటి స్థానంలోనే ఉంటుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.శోభ రాజ్..డా.మౌనిక, డా.వెంకట్రావు తదితర వైద్యులు పాల్గొన్నారు..

# హైదరాబాద్‌కు గౌరవం

**బోడుప్పల్ నివాసి ఎలగందుల వెంకటేశ్వర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా పదోన్నతి**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: కేంద్ర జల కమిషన్ (%CWC%), న్యూఢిల్లీలో బోడుప్పల్‌కు చెందిన ఎలగందుల వెంకటేశ్వర్లు గారు సూపరింటెండింగ్ ఇంజినీర్‌గా పదోన్నతిని పొందారు. ఈ పదోన్నతి 2025 జూన్ 27 నుండి అమలులోకి వస్తుందని అధికారులు ప్రకటించారు.కృష్ణా, గోదావరి వృత్తాల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు , హైడ్రోలాజికల్ సేవలు మరియు జలవనరుల నిర్వహణలో విశిష్ట సేవలు అందించారు.ఇప్పుడు హైదరాబాద్‌లోని కేంద్ర జలవనరుల కార్యాలయం లో గోదావరి నదిలో హైడ్రోలాజికల్ పరిశీలనలు, వరద హెచ్చరికల రూపొందింపు, మార్ఫోలాజికల్ అధ్యయనాలు, జల నాణ్యత పర్యవేక్షణ వంటి కీలక బాధ్యతలను ఆయన నిర్వహించనున్నారు. ఈ పదోన్నతిని పురస్కరించుకొని, సహచరులు, బంధువులు, స్నేహితులు ఆయనను ఘనంగా సన్మానించి అభినందలు తెలియజేశారు.

## 70 సంవత్సరాలుగా సేవాలందిస్తున్నా ఎస్బిఐ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్బిఐ బ్యాంక్ బ్యాంకింగ్ సేవలు 1955 వ సంవత్సరంలో ప్రారంభించి నేటికీ 70 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా పీబీబీ కూకట్‌పల్లి బ్రాంచ్ లో మేనేజర్ పీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన 70 వసంతాల వేడుకల్లో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని కేక్ కట్ చేసి బ్యాంక్ స్టాఫ్ ఖాతాదారులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

**జానో జాగో సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా**

## మౌలానా తంజీవుల్ రహమాన్ నోమాని



చార్మినార్, మేజర్ న్యూస్: జానో జాగో (ముస్లింల అభివృద్ధి వేదిక) సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మౌలానా తంజీవుల్ రహమాన్ నోమాని నియమితులయ్యారు. ఈ మేరకు జానో జాగో సంఘం జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ నిసార్ అహ్మద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జానో జాగో సంఘం విస్తరణకు మౌలానా తంజీవుల్ రహమాన్ నోమాని కృషిచేస్తారని ఆశిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో జానో జాగో సంఘం జిల్లా, పట్టణ, మండల, గ్రామ కమిటీలను నూతనంగా ఎంపిక చేయాలని తంజీవుల్ రహమాన్ నోమానికి సూచించారు. రాష్ట్ర అధ్యక్షులు మౌలానా తంజీవుల్ రహమాన్ నోమాని మాట్లాడుతూ తమ జాతీయ అధ్యక్షులు సయ్యద్ నిసార్ అహ్మద్ ఆదేశాలనుసారం రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మత రాజకీయాలు మాకొద్దు అభివృద్ధి ఫలాలు కావాలి అన్న తమ సంఘం నినాదాన్ని ముస్లింలలోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నట్లు ఆయన వెల్లడించారు.

# దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన సందీప్ మాథుర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దక్షిణ కోస్తా రైల్వే (ఎస్.సి.ఓ.ఆర్) జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ మంగళవారం సికిం ద్రాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆయన 1988 బ్యాచ్ ఐ.ఆర్.ఎస్.ఎస్. ఈ (ఇండి యన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నలింగ్ ఇంజనీర్) కేడర్‌కు చెందినవారు. సందీప్ మాథుర్ విశాఖపట్నంలో ప్రధాన కార్యాలయం కలిగిన నూతన దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌గా నియమితులయ్యే ముందు, రైల్వే మంత్రిత్వ శాఖలోని రైల్వే బోర్డులో ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/సిగ్నలింగ్ గా విధులను నిర్వర్తిచేవారు. సిగ్నలింగ్‌కు సంబంధించిన వివిధ సాంకేతిక పురోగతులు, విధానాలను అమలు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. సందీప్ మాథుర్ వారి ఉద్యోగ ప్రస్థానాన్ని ఉత్తర రైల్వేలోని అలహాబాద్ డివిజన్ (ఇప్పుడు ఉత్తర మధ్య రైల్వేలోని ప్రయాగ్‌రాజ్ డివిజన్)లో అసిస్టెంట్ సిగ్నల్, టెలికాం ఇంజనీర్‌గా ప్రారంభించారు. రైల్వే బోర్డు, ఉత్తర రైల్వేలు, ఉత్తర మధ్య రైల్వేలు మరియు ఆగ్నేయ రైల్వేలతో సహా భారతీయ రైల్వేలలోని వివిధ జోన్‌లలో వారి సుదీర్ఘ కెరీర్‌లో అనేక కీలక పదవులను నిర్వహించారు.ఝాన్సీ డివిజన్‌లో డివిజనల్ రైల్వే మేనేజర్, ఉత్తర మధ్య రైల్వేలో ముఖ్య ప్రజా సంబంధాల అధికారి వంటి కొన్ని ముఖ్యమైన పదవులలో సేవలందించారు. వారు భారతీయ రైల్వే పరిశోధన

**అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జనరల్ మేనేజర్**

విభాగమైన ఆర్.డి.ఎస్.ఓలో సేవలను అందిస్తున్న సమయంలో భారతీయ రైల్వేలు స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్న ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ "కవచ్" ఆమోదానికి బృందానికి నాయకత్వం వహించారు.ముఖ్యంగా సందీప్ మాథుర్ మలేషియాలోని రావంగ్ నుండి ఇపో వరకు డబుల్ లైన్ ప్రాజెక్టును విజయవంతంగా ప్రారంభించడంలో అంతర్జాతీయ అనుభవం ఉంది. అంతర్జాతీయ స్థాయిలో భారతీయ రైల్వేల సామర్థ్యాలను ప్రదర్శించినందుకుగాను ప్రశంసలు అందుకున్నారు.
మంగళవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సందీప్ మాథుర్, దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్ర వాల్, దక్షిణ మధ్య రైల్వే వివిధ శాఖలకు చెందిన ప్రధాన అధిపతులు, ఇతర సీనియర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆరు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రైల్వే కార్యకలాపాల భద్రత ఎల్లప్పుడూ ప్రధాన ప్రాధాన్యతగా ఉండాలని ఆయన నొక్కి చెప్పారు. వర్షాకాలం నేపథ్యంలో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అధికారులకు పిలుపునిచ్చారు. ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటును నిశితంగా పర్యవేక్షించాలని మరియు రైలు కార్యకలాపాల సమయపాలనను నిర్ధారించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులతో సహా జోన్ అంతటా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నప్పుడు పని నాణ్యతను మరియు భద్రతా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని జనరల్ మేనేజర్ సూచించారు. గడచిన కొన్ని సంవత్సరాల కాలంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ సాధించిన ప్రగతిని మరియు సిబ్బంది అంకితభావాన్ని ప్రశంసించారు.

## భగవంతుని దయతో ప్రజాసేవ సాగిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలి : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : భగవంతుని దయతో ప్రజాసేవ సాగిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ సూచించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125వ డివిజన్ ఉషోదయ కాలనీ ఫేస్-2 అధ్యక్షుడు పీరా రెడ్డి, 130వ డివిజన్ సుభాష్ నగర్ మాజీ వార్డు సభ్యులు ఆడప శేషు, సూరారం కాలనీకి చెందిన నారాయణ తమ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ విప్ కె.పి.వివేకానంద్ ని వారి నివాస కార్యాలయంలో కలిసి ఆశీర్వచనలు పొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవయే ధ్యేయంగా పెట్టుకుని భగవంతుని ఆశీర్వాదంతో ప్రజల మద్దతుతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, తారా సింగ్, శివ నాయక్, గౌస్,



రంగా, సింగర్ శీను తదితరులు పాల్గొన్నారు.

# 'ఎన్ లైటిక్' ఎడ్యుకేషన్ ప్రారంభం




**- మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆవిష్కారోత్సవం**

హైదరాబాద్, మేజర్‌న్యూస్: 21వ శతాబ్దం విద్యా రంగాన్ని మార్చే దిశగా కీలకమైన అడుగు వేస్తూ ఎన్ లైటిక్ ఎడ్యుకేషన్ విద్యా సంస్థకు అంకురార్పణ జరిగింది. హైదరాబాద్ లోని ఎన్ లైటిక్ సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఫ్యూచర్ రెడీ పేరిట సంస్థ ప్రారంభ బ్రోచర్ ను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను భవిష్యత్‌కు సిద్ధంగా ఉంచేలా నైపుణ్యాలు, వినూత్న విద్యను అందించడంలో ముందుండే నూతన తరం విద్యా సంస్థ ఎన్ లైటిక్' ఎడ్యుకేషన్ అని కొనియాడారు. ఇది సంప్రదాయ విద్యా విధానాలు, నూతన ప్రపంచ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ఒక గొప్ప ముందడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. సంస్థ దూరదృష్టిని ప్రశంసించారు. ఈనాటి విద్యా వ్యవస్థ డిజిటల్ పరివర్తనతో కూడిన పరిశ్రమల అభివృద్ధికి అనుగుణంగా ఉండాలని.. భవిష్యత్ సాంకేతిక ప్రపంచం వైపు యువతను నడిపించేలా ఒక బలమైన పునాది వేయాలని ఆకాంక్షించారు. ఎన్ లైటిక్ స్థాపక బృందం వెలుపుగొండ క్రిష్ణకిరిటి , ముదవత్ ప్రేమ్ నాయక్ మాట్లాడుతూ సంస్థ లక్ష్యం %-% సాంకేతికతను ఆధారంగా చేసుకుని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా, సమగ్ర విద్యా పరిసరాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వ్యక్తిగత అవసరాలకు తగిన అధ్యయన మార్గాలు, ఏఐ ఆధారిత విద్యా వేదికలు, ఆంత్రప్రెన్యూర్‌షిప్ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నెప్ 2020కు అనుగుణంగా నైపుణ్య ప్రామాణీకరణలు ఉన్నాయని వివరించారు. ప్రారంభ వేడుకలో ప్రముఖులు, విద్యావేత్తలు, యువ పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగా పర్యావరణ బాధ్యతను ప్రతిబింబించేలా ఎన్ లైటిక్ బృందం.. మంత్రికి ఆకుపచ్చ మొక్కను బహుమతిగా అందజేశారు.
%=వస్త్రుతీసం,



చిత్రపురి కాలనీ వ్యవస్థాపకుడు స్వర్గీయ డా.ఎం.ప్రభాకర్ రెడ్డి జయంతి పురస్కరించుకుని చిత్రపురి కాలనీ ఎంఐజి ఎదురుగా ఉన్న డా.ప్రభాకర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన చిత్రపురి కాలనీ అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, కార్యదర్శి పీఎస్%అ%ఎన్ దొర, కమిటీ సభ్యులు, డా.ప్రభాకర్ రెడ్డి అభిమానులు.
మేజర్ న్యూస్/ హైదరాబాద్

**ON LINE AUCTION**
**Shankar Ramchandra**
AUCTIONEERS (GOVERNMENT AUCTIONERS)
128, M.G. Road, Camp, Pune-1. PH.: 26340418
**PUNE MUNICIPAL CORPORATION**
**[WATER SUPPLY DEPARTMENT]**
On 08/07/2025 From 11:00 AM onwards on our website **www.srauctioneers.co.in** The following Scrap Material will be sold. Cast Iron / M S / Aluminum & Cable / Pump-Motor / Brass / G I / PVC / SS etc. Inspection From 01/07/2025 To 07/07/2025 From 10:00 am to 5:00 Pm. At Various Location - Chatursharungi, Bundgarden, SNDT, Lashkar, Parvati, Swargate No. 1. Documents & Participation fee to be submitted at auctioneer's office by 07/07/2025 till 5 pm. Documents & cash will not be accepted on the day of auction. For more details visit our website.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...ఘనంగా 'డాక్టర్స్ డే'

## వైద్యవృత్తి ఎంతో పవిత్రమైనది: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వైద్యవృత్తి ఎంతో పవిత్రమై నదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన 'డాక్టర్స్ డే' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై నారు. లయన్ దొంతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, పలువురు డాక్టర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి,వారికి తినిపించి 'డాక్టర్స్ డే' శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖ ర్ రెడ్డి మాట్లాడుతూ.. "వైద్యో నారాయణ హరి" అని వైద్యులు దేవునితో సమానమని, వారు అందజేస్తున్న సేవలను కొనియా డారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను అడ్డుపెట్టి వైద్యులు సేవలను అందజేశారని వారిని సన్మానిం చుకోవటం మన అందరి బాధ్యత అన్నారు.సామాజిక సేవలో ముందంజలో ఉంటున్న లయన్స్ క్లబ్ సేవలను ప్రశంసించారు. డాక్టర్స్ డే కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించిన లయ న్స్ క్లబ్ సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజు, డాక్టర్ సునీత, డాక్టర్ సంగీత్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సభ్యులు లయన్ గంప నాగేశ్వ రరావు, లయన్ దొంతి శ్రీనివాస్, లయన్ లింగారెడ్డి,లయన్ మనోహర్ రెడ్డి,లయన్ రవీందర్ నాథ్ గుప్తా,లయన్ కమలాకర్, లయన్ సాంబశివరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# లులు ఆన్ సేల్‌లో భారీ ఆఫర్లు

## పలు వస్తువులపై 50 శాతం తగ్గింపు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదరాబాద్ లులు మాల్ షాపింగ్ లో అదిరిపోయే ఆఫర్లు, కళ్లు చెదిరే డిస్కౌంట్లు అందించనుంది. ఇందుకోసం లులు ఆన్ సేల్ పేరిట మెగా సేల్ నిర్వహించనుంది. ఈనెల 3 నుంచి 6వ తేదీ వరకు... 4 రోజుల పాటు ఇది జరగనుండగా.. ఇందులో సందర్శకులకు, షాపర్లకు భారీగా ఆఫర్లు ఇస్తోంది. దీనికి సంబంధించిన లోగోను మాల్ నిర్వహకులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ విమేష్ మాట్లాడుతూ మూడో తేదీ నుంచి ఆరో తేదీ వరకు 4 రోజుల పాటు లులు హైపర్ మార్కెట్, ఫ్యాషన్ స్టోర్, లులు కనెక్ట్ (ఎలక్ట్రానిక్స్) విభాగాల్లో 200 బ్రాండ్లపై భారీ డిస్కౌంట్లు ఉంటాయన్నారు. నూతన వస్త్రాలు, యాక్సరీస్, బ్యాగులు, ఫుట్ వేర్, స్పోర్ట్స్ వేర్ లాంటి వాటిపై 50 శాతం దాకా తగ్గింపు.. లులు కనెక్ట్ లో టీవీలు, ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, గృహోపకరణాపై ప్రత్యేక డీల్స్ లభిస్తాయని తెలిపారు. షాపర్ల కోసం ఉదయం 8 గంటల నుంచే హైపర్ మార్కెట్ ప్రవేశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హైపర్ మార్కెట్ లో ప్రతి గంటకూ ప్రత్యేక డీల్స్ ఉంటాయని తెలిపారు. మాల్ మేనేజర్ ఎడిల్ అరసన్ మాట్లాడుతూ హైదరాబాద్ నగర ప్రజలకు భారీగా ఆఫర్లు అందించేందుకు ఈ లులు ఆన్ సేల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫుడ్ కోర్ట్ తో సహా.. 80కి పైగా స్టోర్లు ఇందులో పాల్గొంటున్నాయని వివరించారు. మరోవైపు "ఎండ్ ఆఫ్ సీజన్ సేల్" కూడా నడుస్తున్నట్లు చెప్పారు. జులై 20 వరకు ఈ సేల్ కొనసాగుతుందని.. ఇందులో సైతం పలు ప్రీమియం బ్రాండ్స్, ఎలక్ట్రానిక్స్, తదితర వస్తువులపై 50 శాతం వరకు డిస్కౌంట్స్ ఉంటాయన్నారు. ఇక రాష్ట్రంలోనే అతిపెద్ద ఇండోర్ గేమ్ జోన్ అయిన లులు ఫంటూర సైతం.. గేమింగ్ ప్రియులు, చిన్న పిల్లల కోసం ప్రత్యేక ఆఫర్లు అందించనున్నట్లు వెల్లడించారు. **ఆకర్షణీయ బహుమతులు..** లులు గ్రాండ్ షాపింగ్ కార్నివల్-2025" లో ప్రత్యేక బహుమతులు గెలుచుకునే అవకాశం ఉందని రీజినల్ డైరెక్టర్ అబ్దుల్ ఖాదీర్ షేక్ తెలిపారు. కనీసం రూ.1999 విలువైన షాపింగ్ చేసిన వాళ్లు.. 2 జావా బైకులు, 2 టీవీఎస్ స్కూటీలు, గోల్డ్ కాయిన్స్ గెలుచుకోవడంతో పాటు దుబాయ్ ట్రిప్ కు వెళ్లే అవకాశాన్ని పొందుకోవచ్చన్నారు. లక్కీ డ్రా ద్వారా విజేతలను నిర్ణయిస్తారని తెలిపారు.

# యుగంధర్ తమ్మారెడ్డికి ఆస్కార్ అవార్డు కమిటీ సభ్యత్వం పట్ల హర్షం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : యుగంధర్ తిమ్మారెడ్డికి ఆస్కార్ అకాడమీ అవార్డు కమిటీలో సభ్యత్వం లభించడంపై తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ , తెలంగాణ మేధావుల ఫోరం హర్షం వ్యక్తం చేశారు. యుగేందర్ తమ్మారెడ్డి 1996లో పద్మాలయ స్టూడియోస్ లో ప్రారంభించినప్పుడు అప్ప టికే ఆయన మన దేశంలో వివిఎక్స్ ప్రారంభ దశలోనే ఉంది,సినిమా రంగంలో అవకా శాలు కూడా పరిమితం గానే ఉండేవి. ఆ కారణంగా తన కెరియర్ ను ట్రైలర్ల ఎడిటింగ్ తో ప్రారంభించారు. మహేష్ బాబు మొదటి సినిమా రాజ కుమారుడు ద్వారా ఆయనకు తొలి అవకాశం లభించింది. అప్పటి నుండి ఆయన త్రివిక్రమ్, సుకుమార్,వంశీ పైడిపల్లి, కొరటాల శివ, బాబి, తేజ,వీవి నాయక్,కృష్ణవంశీ, పూరి జగన్నాథ్ వంటి 50 మందికి పైగా దర్శకులతో పనిచేశారు. దేవర, రంగస్థలం, ఆల వైకుంఠాపురంలో, మహర్షి, డాకు మహారాజ్ వంటి చిత్రాలలో జాతీయస్థాయిలో పేరు తెచ్చుకునే విధంగా అద్భుతమైన విజువల్స్ ఎఫెక్ట్లు రూపొందించారు. 20 25 లో ఆయన అంకితభావం మరియు అద్వితీయ పనితనం వల్ల అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ లో విజువల్స్ శాఖలో సభ్యత్వానికి ఆహ్వానం అందుకు న్నారు.ఇది యుగంధర్ తమ్మారెడ్డి సినీ పరిశ్రమపై చూపిన మెరుగైన ప్రభావానికి గుర్తింపుగా నిలిచింది.ఈ ఆస్కార్ అకాడమీ సభ్యత్వాన్ని 9500 కంటే ఎక్కువ మంది కి ఇచ్చారు. అకాడమీ సభ్యత్వం ఓటింగ్ హక్కులను, ప్రత్యేక స్క్రీనింగ్ మరియు ఈవెంట్లకు ప్రవేశాన్ని కల్పిస్తుంది. ఇది ఒక ప్రతిష్టాత్మక గుర్తింపు,సభ్యులకి పరిశ్రమ నాయకు లుగా స్థానం కల్పిస్తూ ప్రపంచవ్యాప్త నెట్వర్క్ కింగ్ అవకాశాలను అందిస్తుంది. ఈ అత్యున్నత ఆస్కార్ అకాడమీ లో సభ్యులుగా కమలహాసన్ కూడా ఆహ్వానం పొందారు.ఈ అరుదైన గౌరవం సాధి ంచిన ఆయన తెలుగు సినిమా పరిశ్రమకు గర్వకారణంగా నిలి చారు. 125 కి పైగా చిత్రాలతో తన ప్రతిభను చాటిన యుగంధర్ సూపర్ స్టార్ మహేష్ రాజకుమారుడు సినిమాతో తన ప్రస్తావని ప్రారంభించారు రంగస్థలం ఆల వైకుంఠాపురంలో దేవర వంటి బ్లాక్ బాస్టర్ చిత్రాల్లో ఆయన విఎఫ్ఎక్స్ నైపుణ్యం సినిమాల స్థాయిని మరో మెట్టు ఎక్కించింది.ఈ సందర్భంగా టిసిసి అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్, న్యాయ మూర్తి జస్టిస్ వామన్ రావు,మేజర్ డాక్టర్. డి. జయసుధ డాక్టర్ ఏ అశోక్ ఐఏఎస్, ప్రొఫెసర్ మహ మ్మద్ అత్తర్ అలీ, యోగా గురువు శ్రీమతి యువి నాగలక్ష్మి, సినీ పరిశ్రమ డైరెక్టర్లు మాజీ మంత్రి కే పుష్పలీల తదితరులు శ్రీ యుగంధర్ తమ్మారెడ్డికి శు భాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి చేసే అధికారులకు సహకరించాలి

## పాపిరెడ్డినగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్,అభివృద్ధి పనులు చేపట్టే అధికారులకు బస్తి వాసులు సహకరించాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాలతో బస్తీలోని పార్క్ సమీపంలో గల రోడ్డు నిర్మాణం కోసం అధికారులు తమ సిబ్బంది చేత మట్టి కుప్పలను ఇతర వ్యర్థాలను తొలగిస్తూ రోడ్డు వేసేందుకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్న పనులను మంగళవారం బస్తి వాసులతో కలిసి అధ్యక్షుడు చంద్రారెడ్డి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రోడ్డు పనులను సకాలంలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారు లకు విజ్ఞప్తి చేశారు. నిధులను కేటాయిస్తూ పనులను పూర్తి చేయిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు చంద్రారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి భగవంతు రెడ్డి, రఘు, చారి తదితరులు పాల్గొన్నారు.

# పినాకిని వైద్యరత్న అవార్డులు ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో వైద్యరత్న అవార్డులను ప్రదానం చేసారు.తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం జరిగింది. డా.గూడూరు సీతామహాలక్ష్మి,డా.ఎస్పీభారతి, ఎస్.వేణుగోపాలశర్మ, డా.ఆమంచ అంజయ్య,డా.రాధాకుసుమ,డా.ఎస్.రామచంద్రరావు,కే.మురళీమోహన్‌రాజు(పి ఎనాకిని వ్యవస్థాపకులు), డా.బి.గంగాధర్ రెడ్డి, వీవీ మహేశ్వరరావు అతిథులుగా హాజరయ్యారు.డా.ప్రదీప్‌కుమార్, డా.షరీఫ్ ఖాన్, డా.కొండపల్లి అపర్ణ, డా.నవీన్ సింగ్ ఠాగూర్-లకు వైద్యరత్న పురస్కారాలను ప్రదానం చేసారు

# గ్రేటర్ అర్చక సంఘం ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవ ఎన్నిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ అర్చక సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎస్పి రోడ్ వీర హనుమాన్ ఆలయ అర్చకుడు కరణం మహేష్ శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మలివేటి వీరభద్ర శర్మ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఈ ఎన్నిక జరిగినట్టు అర్చక జేఏసీ నేతలు వెల్లడించారు.ఈ ఎన్నిక జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ , కన్వీనర్ పరాశరం రవీంద్రాచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్ర చంద్రశేఖర్ శర్మ , అర్చక ఉద్యోగుల సంఘం రాష్ట్రాధ్యక్షులు కాండూరి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చక జేఏసీ నేతలు కరణం మహేష్ శర్మకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రముఖ వైద్యులను అవార్డులతో సత్కరించిన లయన్ డా. ఎస్.పి. భారతి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గౌతంనగర్ లయన్స్ క్లబ్,ఎస్.ఆర్.ఆర్. చారిటెబుల్ ట్రస్ట్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం చిక్కడపల్లిలోని శ్రీత్యాగ రాయ గాన సభలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా లయన్ డా. ఎస్.పి. భారతి పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి, ప్రముఖ వైద్యులను ఘనంగా సత్కరించి, అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డా. ఎస్.పి. భారతి మాట్లాడుతూ సమాజంలో పూర్వ కాలంనుంచి వైద్యులకు ఎంతో పేరు,ప్రఖ్యాతలు ఉన్నాయని,వైద్యులు దేవుడి దూతలుగా తమవంతు పాత్ర నిర్వహించి, ప్రాణ ప్రాయస్థితిలోనున్న రోగులకు పునర్ జన్మను పోషించడంలో డాక్టర్లు ఎంతో కీలక పాత్రను పోషిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ఈ సందర్భంగా డా. ఎస్.పి. భారతి ప్రత్యేకంగా వైద్య రత్న అవార్డు గ్రహీతలు అయిన డా. జె. ప్రదీప్‌కుమార్,డా. షరీఫ్ ఖాన్నా,డా. కొండపల్లి అపర్ణ,డా. నవీన్ సింగ్ ఠాకూర్‌లను ప్రత్యేకంగా శాలువాకప్పి పూల దండవేసి,కిరిటధారణచేసి,అవార్డు మెమోంటోను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రచయిత్రి రాధా కుసుమ, నిర్వాహకులు డా. ఎస్. రామచంద్రరావు, కె. మురళిమోహన్‌రాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుడు రాంచందర్‌రావుకు శుభాకాంక్షలు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికై నియామక పత్రాన్ని అందుకున్న సందర్భంగా బీజేపీ సంస్థాగత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి గీతామూర్తి నూతన అధ్యక్షుడు రాంచందర్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు.జాతీయ కౌన్సిల్ సభ్యులుగా గీతామూర్తిని బీజేపీ ప్రకటించింది. బీజేపీ జాతీయ అధ్యక్షుని ఎన్నికల ప్రక్రియలో గీతామూర్తి పాల్గొనే అవకాశం కల్పించారు. గీతామూర్తి ఈ ప్రకటనపై హర్షం వ్యక్తం చేసారు.

## పోలీస్ పెట్రోల్ మొబైల్-బ్లూ కోల్ట్స్ వాహనాల కండిషన్లను తనిఖీ చేసిన సెంట్రల్ జోన్ డి.సి.పి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనాంపల్లి పబ్లిక్ గార్డెన్ ప్రాంగణంలో సెంట్రల్ జోన్ డి.సి.పి. మంగళశారం ప్రత్యేకంగా జోన్‌లోని 10 పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 20 పెట్రోల్ కార్స్,31 బ్లూ కోల్ట్ బైక్‌లు ప్రత్యేకంగా వాహనాల కండిషన్లను నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు ఆమె ప్రత్యేకంగా ఆవేర్‌నెస్ కార్యక్రమాలు,డయల్-112ల పనితీరు గురించికూడ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పాయింట్ బుక్‌లను, జియో టాగ్,నేను సైతం,సి.సి. కెమెరాలను ఏప్పటికప్పుడు పర్యవేక్షిస్తే, నేరాలను వెంటనే అడ్డుకట్ట వేని,నిందితులను వెంటనే అరెస్టు చేసేందుకు ఎంతో వీలుకలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి,సైఫాబాద్,దోమల్‌గూడ,గాంధీనగర్ పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు,లేక్ ,అబిడ్స్,చముషీరాబాద్,గాంధీనగర్ పోలీస్ స్టేషన్ల డి.ఐ.లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఎస్.ముజీబ్ హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టిఎన్‌జిఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో మంగళవారం రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 700 మంది రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్. ముజీబ్‌హుస్సేనీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్ర ఫోరం అధ్యక్షులు నరసింహరెడ్డి,కార్యదర్శి ముకర్రంలు పాల్గొని,రోగుల సహయకులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కేంద్ర సంఘం తరపున బి.శంకర్,వైదిక్,ముఖీమ్ ఖురేషి, బి. శివకుమార్,చంద్రశేఖర్,మహ్మద్ వహీద్,మహ్మద్ ముస్తఫా, హబీబ్ ఛావూష్, నయీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచింపజేసిన శ్రీచైతన్య జూబ్లీహిల్స్ హరిత కార్యక్రమం






హైదరాబాద్, మేజర్‌న్యూస్: మంగళవారం శ్రీచైతన్య స్కూల్ జూబ్లీహిల్స్ శాఖ నందు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా జరిగిన గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. పాఠశాల ప్రిన్సిపాల్ నిరోష కార్యక్రమాన్ని ప్రారంభించి పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమస్త జీవరాశికి ప్రాణాధారమైన చెట్లు రోజురోజుకు అంతరించిపోతున్నాయని, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యత వహించి మొక్కలు నాటాలని, తద్వారా భవిష్యత్ తరాలను కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఈజీ రైటింగ్ ఎలక్షన్, డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులచే నిర్వహించిన "ర్యాలీ" ఎంతగానో ఆకట్టుకుని, ఆలోచింపజేసేదిగా ఉంది. ఈకార్యక్రమంలో ఏజిఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, జోనల్ కోఆర్డినేషన్స్ జయకుమార్, ఐపిఎల్ ఇంచార్జ్ శరణ్, 'ఎస్' బ్యాచ్ ఇంచార్జ్ ప్రణీత్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమం సిసిఏ ఇంచార్జ్ మౌనిక వందన సమర్పణతో ముగిసింది.

## శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయాన్ని దర్శించండి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: యాదాద్రి క్షేత్రంలో దర్శించదగిన ముఖ్య ఆలయాలలో శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం చాలా ప్రముఖమైనదిగా చెప్పవచ్చు. ఎందుకంటే ఈ ఆలయాన్ని దర్శించిన భక్తులు మానసిక ప్రశాంతత తో పాటు, తాము కోరిన కోర్కెలు తీరినట్లుగా చెబుతున్నారు. విగ్రహ విషయానికి వస్తే నాగార్జునసాగర్ దగ్గర దుర్గి గ్రామంలో తయారు చేయబడినది. ఈ సరస్వతీ విగ్రహం ప్రత్యేకమైనదిగా 25 సంవత్సరాల నాడు తయారు చేయబడినది. ఇంటిలోనే పూజించటం జరిగినది విగ్రహంలో నేనున్నానని అమ్మ మహిమ చూపడం జరిగినది. ఐదు సంవత్సరాలు క్రితం విగ్రహ ప్రతిష్ట జరిగినది. ఎంతో శక్తివంతమైన యంత్ర బలాలతో స్థాపించబడినది. అమ్మవారి ప్రత్యేకత అక్కడకు వెళ్లి దర్శించిన వారికి తెలుస్తుంది. పిల్లలకు అక్షరాభ్యాసములు జరుగుతున్నాయి. పెద్దలు, చిన్నపిల్లలను, చదువుకునే పిల్లలను తీసుకువెళ్లి శ్రీ వాగ్దేవి వైభవాన్ని కళ్లారా వీక్షించండి. ఈ ఆలయం పాత గుట్ట రోడ్డు శిరిడి సాయి మందిరంలో ఉన్నది. తీర్థయాత్రలు చేసేవారు అమ్మవారిని ఒకసారి అయినా దర్శించుకోండి. శ్రీ జ్ఞాన సరస్వతి దేవి సాక్షాత్తు దివి నుండి భువికి దిగి వచ్చినట్లుగా ఉంటుంది. అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే గొప్ప ఆధ్యాత్మిక నిలయంగా భావించవచ్చు అని విగ్రహ దాత హైదరాబాద్ వాస్తవ్యులు బాలా త్రిపుర సుందరి చెబుతున్నారు. అమ్మవారికి యాదగిరిగుట్ట వాస్తవ్యులు బంగారు ముక్కు పుడక సమర్పించినారు.వివరముల కొరకు గూగుల్ మ్యాప్ లో సరస్వతి ఆలయం యాదాద్రి అని చెక్ చేయండి.

## అమరులకు ఘననివాళులు...




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :బదనకల్ అమరుల20 వ వర్ధంతిసభ సుందరయ్య విజ్ఞాన కేంద్రలో జరిగింది. ఈ సందర్భంగా రియాజ్ తోపాటు శాంతి సమరయోధుల సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా శాంతిగీతాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాగాయని విమల, జస్టిస్ చంద్రకుమార్ ,ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అమరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. మావోయిస్టులు శాంతి చర్చలు జరపాలని కోరుతున్నా కేంద్రప్రభుత్వం మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేస్తుందని, ఏకపక్షంగా సాగుతున్న ఈ మారణకాండను ఆపాలని విమల పేర్కొన్నారు.

## మెజీషియన్ డా.బీవీ పట్టాభిరామ్ ఇకలేరు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ప్రముఖ వ్యక్తిత్వ వికాసని పుణుడు, బాలసాహిత్య రచయిత,ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ (75) ఇకలేరు.సోమవారం రాత్రి గుండె పోటుతో ఆయన తుదిశ్వాస విడిచారు.ఖైరతాబాద్‌లని ఆయన స్వగృహంలో బుధ వారం ఉదయం 9గం.లనుండి 3గం.లవరకు అభి మానులకు సందర్శనార్థం ఉంచనున్నారు.బుధవారం మధ్యాహ్నం 3గంటలకు జూబ్లీహిల్స్‌లోని మహా ప్రస్థానంలోఆయన అంత్యక్రియలు జరుగునున్నాయి.పట్టాభిరామ్ కళాసేవ గొప్పది-బండారు దత్తాత్రేయ మెజీషియన్‌గా ఎందరో కళాకారులను తీర్చిదిద్ది ఎందరి జీవితాలనో నింపిన,ఉపాధి చూపిన మహనీయుడు డా.బీవీ పట్టాభిరామ్ అని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. బీవీ పట్టాభిరామ్ మృతిపట్ల ఆయన ఓ పత్రికాప్రకటనలో తనప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.పట్టాభిరామ్ కుటుంబసభ్యులకు ఈ కష్టకాలంలో మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేసారు.

# జూబ్లీహిల్స్ రోడ్ నెం.36లో బిల్వా 36 ప్యూర్ వెజిటేరియన్ రూఫ్ టాప్ రెస్టారెంట్, కెఫే ప్రారంభం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీ హిల్స్ లోని పెద్దమ్మ గుడి వద్ద రోడ్ నెం 36 లో సరికొత్త ప్యూర్ వెజిటేరియన్ రెస్టారెంట్ బిల్వా 36 పేరుతో నేటి నుండి భోజన ప్రియుల జిహ్వా చాపల్యాన్ని పూర్తి చేయడానికి వీలుగా అందుబాటులోనికి వచ్చింది. ఇటీవల కాలంలో వెజిటేరియన్ రెస్టారెంటులకు పెరుగుతున్న ఆదరణతో ఏర్పాటైన ఈ రెస్టారెంట్ లో ప్రామాణికమైన సాంప్రదాయ వంటకాలను రుచి చూపించేందుకు బిల్వా 36 సిద్దమైంది. వ్యాపార వేత్తలైన అభిషేఖ్ అగర్వాల్ మరియు ప్రీతి అగర్వాల్ దంపతులు వెజిటేరియన్ వంటకాలపై ఉన్న మక్కువతో మన దేశంలో ఎప్పటి నుండో కాపాడబడుతున్న అసలైన రుచులను హైదరాబాదు వాసులకు రుచి చూపించాలనే లక్ష్యంతో దీనిని ప్రారంభించారు. ఈ ప్రారంబోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అభిషేఖ్ అగర్వాల్, వ్యవస్థాపకులు, బిల్వా 36 మాట్లాడుతూ దక్షిణ, ఉత్తర భారత దేశాల నుండి ఎంపిక చేసిన వెజిటేరియన్ వంటకాలను హైదరాబాదీయులకు అందించడానికి సిద్దంగా ఉందన్నారు. అంతే గాకుండా సాంప్రదాయబద్ధమైన రుచులతో ఆరోగ్యాన్ని పెంపొందించేలా తాజా ఆహార పదార్థములతో మాత్రమే తమ వంటకాలను తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. సాంప్రదాయ రుచులను కొంత ఆధునికమైన మేళవింపులతో మరింత రుచికరంగా అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. వెజిటేరియన్ ను ఇష్టపడే హైదరాబాదీయులు భవిష్యత్తులో తప్పక తరలివచ్చే రెస్టారెంట్ లలో తమది ఒకటవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ప్రీతి అగర్వాల్, వ్యవస్థాపకులు, బిల్వా 36 మాట్లాడుతూ రుచికరమైన వంటకాలను రూఫ్ టాప్ కే ప్రత్యేకంగా నిలిచే అందమైన వాతావరణంలో రుచి చూస్తూ ఆనందించే రీతిలో రెస్టారెంట్ ను తీర్చి దిద్దనిట్లు వివరించారు. ముఖ్యంగా సాయంత్ర సమయాలలో తమ రూఫ్ టాప్ రెస్టారెంట్ నుండి అందమైన హైదరాబాదును చూస్తూ గడుపవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ చెఫ్ లు ప్రత్యేకంగా తయారు చేసిన వంటకాలను ప్రదర్శించి రుచి చూపించారు. పలు రకములైన స్టార్టర్లు, స్నాక్స్, మెయిన్ కోర్సుకు చెందిన వంటకాలను రెస్టారెంట్ చెఫ్ లు ప్రత్యేకంగా తయారు చేసి ఆహూతులకు వడ్డించారు. నేటి నుండి బిల్వా 36 భోజన ప్రియులకు మధ్యాహ్నం నుండి రాత్రి వరకూ అందుబాటులోనికి వచ్చిందని నిర్వాహకులు ప్రకటించారు.

# ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం అందజేసిన మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం, మున్నూరుకాపు పటేల్ యూత్ ఫోర్స్ నాయకులు దాదె వెంకట్ పటేల్, బాలరాజు పటేల్, సాయి పటేల్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో మున్నూరు కాపులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని, అన్నదాతలుగా, గతంలో గ్రామాధికారులుగా (పోలీస్ పటేల్, మాలి పటేల్) విశేష సేవలందిస్తూ అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.తెలంగాణలోని చాలా జిల్లాలలో పటేల్ గా పిలువబడుతున్న మున్నూరు కాపులను ప్రభుత్వం గెజిట్ ద్వారా అధికారికంగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేయించాల్సిందిగా ఎంపీ వద్దిరాజును కోరుతూ వినతిపత్రం సమర్పించారు.



# సమాజానికి సేవ చేయడంలో రాందేవ్ రావ్ ఆసుపత్రి ముందు : కమలాకర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సమాజ సేవలో రాందేవ్ రావు ఆస్పత్రి ముందుంటుందని రాందేవ్ రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ అన్నారు. డాక్టర్స్ డే వేడుకలు రాందేవ్ రావు ఆస్పత్రిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాందేవ్ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్స్ ను, సిబ్బందిని ఆస్పత్రి వారు ఘనంగా సత్కరించారు. అనంతరం కమలాకర్ మాట్లాడుతూ తల్లి దండ్రులు జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మనిస్తారని అన్నారు. వైద్య%శీ% ఒక వృత్తి గా కాకుండా ప్రాణాలను కాపాడే ఒక మహొన్నత శక్తి గా వైద్యాన్ని అభివర్ణింస్తుంటారు.అందుకే వైద్యణ్ణి వైద్యో నారాయనో హరి అంటారు అని అన్నారు. అనంతరం డాక్టర్ చాయ్ దేవి మాట్లాడుతూ అందరికి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉంటే, కుటుంభం, కుటుంబం తో పాటు సమాజం, సమాజం తో పాటు ఊరు, ఊరు తో పాటు దేశం కూడా ఆరోగ్యం గా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమనికి అదునపు ఆకర్షణ గా ప్రముఖ రేఖీ తెరేపిస్ట్ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ వన్నె తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి ప్రెసిడెంట్ లయన్ సుష్మ, సుజాత సూర్యారాజు,ఆదరణ ఫౌండేషన్ తరుపున ఆరిగెల రఘునాథ్ బాబు, జగన్ ఎర్రవెల్లి, పెరి ప్రసాద్, తెల్ల హరికృష్ణ, నరేంద్ర పాల్గొని వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సీనియర్ అసిస్టెంట్ సునీత



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూసాపేట్ సర్కిల్ పరిధిలోని రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ సునీతను ఏసీబీ అధికారులు మంగళవారం రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. ఏసీబి అధికారులు తెలిపిన ప్రకారం ఆస్తి పన్ను చెల్లించే విషయంలో ఓ వినియోగదారుడి నుంచి 80 వేల రూపాయలు డబ్బులు డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈరోజు మధ్యాహ్నం మొదటగా 30 వేల రూపాయలు తీసుకుంటున్న క్రమంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా సునీతను పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో సోదాలు జరిగాయి.

# మౌలాలిలో.. 'శానిటేషన్ స్పెషల్ డ్రైవ్'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేర కు మంగళవారం జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది మౌలాలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో 'శానిటేషన్ స్పెషల్ డ్రైవ్' కార్య క్రమం నిర్వహించారు. మల్కాజిగిరి సర్కిల్ శానిటేషన్ ఇంచార్జ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓల్డ్ సఫిల్ గూడ,భరత్ నగర్, మొఘల్ కాల నీ, భరత్ నగర్ చౌరస్తా సమీపంలోని న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీలలో పర్యటించిన పారిశుద్ధ్య సిబ్బంది పలు వీధులలో పేరుకు పోయిన చెత్త చెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత భాగ్యానంద్ రావు, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్త య్య, వెంకటేశ్వర నగర్ కాలనీ అధ్యక్షుడు బుద్ధి నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# 'కొప్పరపు'పాటల విభావరి!



ముషీరాబాద్,మేజర్న్యూస్ :శ్రీనటరాజ గాన కళావేదిక ఆధ్వర్యంలో సంగీత గురువు శారద పుట్టినరోజు వేడుకలు త్యాగరాయగానసభలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీనటరాజ–అధ్యక్షులు కొప్పరపు వెంకటరావు (రిటైర్డ్ డీఎం సివిల్ సప్లైయిస్ కార్పొరేషన్) నిర్వహించారు..పుట్టినరోజే పండుగే అందరికి–శీర్షికన సినీసంగీత విభావరి నిర్వహించారు..వెంకట్రావు తో పాటు పాటలు పాడినవారు వీరే–సుబ్బిరెడ్డి,జవహర్ డోల,గోపాల్,ఆర్ .రామ్మూర్తి, చందు,రఘునాథశర్మ,రాజేశ్‌రెడ్డి,బీబీకే మారుతీరావు,జి. రామకృష్ణ,డి. వేణుగోపాల్,ఎస్.అనురాధ,భువనరాధారాణి, డి.లక్ష్మీగోపాల్,సిరి, సుజాత, వెంకటరమణలు పాటలను ఆలపిస్తారు.కళావీఎస్ జనార్ధనమూర్తి, డా.మల్లెపూల వెంకటరమణ, యస్ యస్ చంద్రశేఖర్ అతిథులుగా పాల్గొన్నారు. ఉదయ్‌కుమర్ ట్రాక్స్ సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గాయని శారదకు ఆత్మీయ సత్కారం జరిగింది. కొప్పరపు వెంకటరావు ఈ వేడుకను నిర్వహించారు. ఇది సంస్థ 75వ కార్యక్రమమని ఆయన తెలిపారు.

# బటర్‌ఫ్లై కొత్త లోగో నూతన అధ్యాయం

Butterfly

ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా విశ్వసనీయతను చాటిన గృహోపకరణాల సంస్థ బటర్‌ఫ్లై తన బ్రాండ్ గుర్తింపులో కీలక మార్పులు చేపట్టింది. "మార్పును వేడుకగా చేసుకునే, స్వీయ గుర్తింపును చాటుకునే" ఓ కొత్త దృక్పథంతో సంస్థ తన తాజా లోగోను, ఉద్దేశ్యాన్ని, వ్యూహాన్ని ఇవాళ ప్రకటించింది. నూతన బ్రాండ్ గుర్తింపులో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న చిహ్నం ఫింగర్ ప్రింట్ తో విలీనమైన సీతాకోకచిలుక రెక్కలు. ఇది వ్యక్తిగతతను, మార్పును, అభివృద్ధిని ప్రతిబింబించేలా రూపొందించబడినట్లు సంస్థ వెల్లడించింది. "జీవితం మారుతున్నా, అసలైన గుర్తింపు మారదు" అనే భావనను ఇది చాటుతోందని సంస్థ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శ్వేతా సాగర్ తెలిపారు. బటర్‌ఫ్లై ఈ కొత్త దృష్టితో జిల్లెనియల్స్‌ను టార్గెట్ చేస్తోంది. వయస్సుతో కాదు, వైఖరితో నిర్వచించబడే ప్రజలకే ఈ బ్రాండ్ మాటలు చెబుతోందని ఆమె వివరించారు. "ఇది కేవలం లోగో మార్పు కాదు, ఆధునిక భారతీయ వంటగదిని తిరిగి ఊహించుకోవడమే" అని శ్వేతా చెప్పారు. క్రాంప్టన్ కు అనుబంధంగా బటర్‌ఫ్లై కొత్త శకం వంటగదిలో వినియోగదారుల అభిరుచులు మారుతున్న నేపథ్యంలో, బటర్‌ఫ్లై ఉత్పత్తుల శ్రేణికీ సమకాలీన స్పర్శను అందించింది. మిక్సర్ గ్రైండర్ల నుండి గ్యాస్ స్టవ్‌ల వరకు అన్ని విభాగాల్లో డిజైన్, మన్నిక, వినియోగదారులకు అనుకూలత ప్రధాన లక్ష్యాలుగా సంస్థ ముందుకు సాగుతోంది. బటర్‌ఫ్లై 40 సంవత్సరాలుగా వంటగదిలో వినియోగదారుల విశ్వాసాన్ని గెలుచుకుంటూ వస్తోందని, నేటి ఆధునిక జీవితంలో ఇల్లు, వ్యక్తిగత గుర్తింపు, జీవన శైలి అనేవి మరింత ప్రాధాన్యం పొందుతున్నాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కొత్త గుర్తింపు తమ అభిప్రాయాల మార్పు, వినియోగదారుల పట్ల బాధ్యతను సూచిస్తోందని పేర్కొన్నారు. 'బటర్‌ఫ్లై' బ్రాండ్‌ను నిర్వహిస్తున్న గాంధీమతి అప్లయిన్సెస్ లిమిటెడ్ దక్షిణాదిలో అత్యంత గుర్తింపు పొందిన సంస్థ. మిక్సర్ గ్రైండర్లు, వెట్ గ్రైండర్లు, గ్యాస్ స్టవ్‌లు, ప్రెజర్ కుక్కర్లతో పాటు పలు చిన్న గృహోపకరణాల తయారీ, మార్కెటింగ్‌లో ముందుండే సంస్థగా గుర్తింపు పొందింది. స్వయం తయారీ సామర్థ్యంతో వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నూతనతను ప్రవేశపెడుతూ ముందుకు సాగుతోంది.



జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా బిబిఆర్ హాస్పిటల్ చైర్మన్ బి. కేశవ రావు తనయుడు డా. విపిన్ ను బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యన్ లచ్చా గౌడ్, జె. శ్రీకాంత్ గౌడ్, కుమార్, సురేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ దాసరి కిష్టన్న సేవలు మరువలేనివి

▶▶ దాసరి కిష్టన్న యాదవ్ పేదల పక్షపాతి ▶▶ కిష్టన్న యాదవ్ ఆశయాలను సాధిద్ధాం ▶▶ బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ▶▶ కార్మిక, కర్షక ప్రజాపక్షపాతి కామ్రేడ్ దాసరి కిష్టన్నయాదవ్ ▶▶ కిష్టన్న యాదవ్ సేవలను కొనియాడిన బిసి సంఘాల నాయకులు



వనస్థలిపరం, మేజర్‌న్యూస్ఃపేదల కోసం నిరంతరం పరితపిస్తు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప ప్రజా నాయకుడు కామ్రేడ్ దాసరి కిష్టన్న యాదవ్ అని అలాంటి ప్రజా నాయకుడి ఆశయ సాధన కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, పలువురు బిసి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ చౌరస్తా టి.ఎన్.జి.ఓ భవనంలో తెలంగాన సాయుధ పోరాట యోధుడు కూమ్యూనిష్టు నాయకుడు, ఉమ్మడి పాలమూరు జిల్లా కమ్యూనిష్టు పార్టీ కార్యదర్శి కామ్రేడ్ దాసరి కిష్టన్న యాదవ్ 19వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు అజయ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ దాసరి కిష్టన్న యాదవ్ 40 సంవత్సరాలుగా కమ్యూనిష్టుపార్టీ లో పని చేసి వివిధ హోదాలలో ఉమ్మడి పాలమూరు జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శిగా పని చేశారు. జిల్లా లోని పేదల ప్రజల కోసం భూ పోరాటాలలో పాల్గొన్నారని, పేదల ఇండ్ల స్థలాల కోసం గ్రామాలలోతాగునీటి కోసం, అటవీ సంపదను పేదలకు అందించే విధంగా పోరాడి సాధించారన్నారు. తెలంగాన రైతాంగ సాయుధ పోరాటంలో పార్టీ పిలుపుమేరకు పాల్గొన్నారని గుర్తు చేశారు. కామ్రేడ్ కిష్టన్న యాదవ్ నిజమైన పేదల నాయకుడుగా తుది శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పని చేసిన మహా వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బిసి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ముక్తకంఠంతో కిష్టన్న ఆశయాల సాధనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కళాకారులు ఆట పాటలు ఆలరించాయి. సిపిఐ పాలమూరు జిల్లా కార్యదర్శి బాలకిషన్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రాములు, సిఐటియు జిల్లా కార్యదర్శి కురుమూర్తి, సిపిఎం రాష్ట్ర నాయకులు రామ్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకులు నరేందర్‌రెడ్డి, బిఎంపి పార్టీ జాతీయ అధ్యక్షులు దాసురాంనాయక్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటనర్సయ్య యాదవ్, అన్నె నారాయణ, పాండురంగం యాదవ్, అడ్వకేట్ పరమేష్‌గౌడ్, బిసిటియు రాష్ట్ర అధ్యక్షులు బిసి కృష్ణులు, విశ్రాంత డిఈఓ విజయ్‌కుమార్, కుటుంబ సభ్యులు అడ్వకేట్ డి. నరసింహయాదవ్, డాంగే యాదవ్, భూపేష్ యాదవ్, బిసి జన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు మహేష్ యాదవ్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు చింతకుంట శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మినారాయణ యాదవ్, ఐఎన్‌టియుసి నాయకులు రాములు యాదవ్, మేకల రామక్రిష్ణయాదవ్, ఆర్టీసి నర్సింహులు, భీమయ్య యాదవ్, గోపాల్ యాదవ్, మల్లికార్జున్ యాదవ్, వామపక్ష పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## భవాని ఎన్‌క్లేవ్ కాలనీ అధ్యక్షుడుగా ప్రశాంత్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్ రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని భవాని ఎన్‌క్లేవ్ కాలనీ నూతన కమిటి ఎన్నికయింది. 2025-2027 రెండు సంవత్సరాలకు గాను కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడుగా పి. ప్రశాంత్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, టి.: గాయత్రి జయపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రమేష్‌రెడ్డి, ట్రెజరర్‌గా యంన్.బి. చారి, జాయింట్ సెక్రటరీలుగా కె. నరసింహ, కె. స్పందనలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ నూతన అధ్యక్షులు ప్రశాంత్‌గౌడ్ మాట్లాడుతూ కాలనీ వాసులు తమపై నమ్మకంతో కాలనీ నూతన కమిటి సభ్యులుగా ఎన్నుకున్నందుకు కాలనీ వాసులకు నిత్యం అందుబాటులో ఉంటు కాలనీ అభివృద్ధకి కృషి చేస్తామన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## లయన్స్ క్లబ్ వనస్థలిపురంకు అవార్డుల పండుగ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃలయన్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 320 హెచ్ ఆధ్వర్యంలో పద్మావతీ ఫంక్షన్ హాల్ మల్కాజ్‌గిరిలో జరిగిన అవార్డుల ఫంక్షన్‌లో డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఎన్. మనోహర్‌రెడ్డి పియంజెఎఫ్, లయన్స్ క్లబ్ వనస్థలి పురం కు బెస్ట్ న్యూ క్లబ్ ప్రసిడెంట్ అవార్డు, బెస్ట్ న్యూ క్లబ్ అవార్డు, బెస్ట్ ఇన్ సర్వీస్ అవార్డులను ప్రసిడెంట్ లయన్ విట్టా ధూరయ్యకు అందజేశారు. అలాగే లయన్ అత్తులూరి మల్లికార్జున్‌రావు కు కమిటెడ్ లయన్ ఆఫ్ డిస్ట్రిక్ట్ అవార్డు, లయన్ ఎస్‌జెఎస్ నందకిషోర్ కు బెస్ట్ సెక్రటరీ అవార్డు ప్రధానం చేశారు.

## ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మహిళా అధ్యక్షురాలిగా మైలారం పద్మ నాయీ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మహిళ విభాగ అధ్యక్షురాలిగా మైలారం పద్మ నాయీ ఏకగ్రీవగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సత్కరించి సంఘం అభివృద్ధికి, తోటి మహిళల సాధికారత కోసం కృషి చేయాలన్నారు. సంఘంలో, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు నాయీ, ప్రధాన కార్యదర్శి వి.ఎస్.ఆర్. వెంకట్ నాయీ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ జె.రవీందర్ నాయీ, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయీ, కోటి నాయీ, షాపూర్ నగర్ నరేష్ నాయీ, నరేందర్ నాయీ, సిహెచ్. వెంకటేష్ నాయీ, దుండిగల్ మండలంలోని బోరంపేట నుండి మాజీ ప్రధాన కార్యదర్శి రాజు నాయీ, బోరంపేట శ్రీను నాయీ, స్వామి నాయీ, కార్తీక్ నాయీ, పోచంపల్లి సతీష్ నాయీ, మల్లంపేట్ చింటూ నాయీ, శివకుమార్ నాయీ, దత్తాత్రేయ, మురళి నాయీ సహా సంఘ సభ్యులు హాజరయ్యారు.

## పేదలు, మధ్య తరగతి వర్గాల వైద్య అవసరాలకు ఆపన్న హస్తంలా ఆడుకుంటున్న సీ.ఎం.ఆర్.ఎఫ్ పథకం : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆర్థికంగా వెనుకబడ్డ వారు, ముఖ్యంగా పేదలు, దిగువ మధ్య తరగతి వర్గానికి చెందిన వారు అత్యవసర వైద్య పరిస్థితుల్లో అప్పులు చేసి చికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, అలాంటి బాధితులకు ప్రభుత్వం తరపున సీ.ఎం.ఆర్.ఎఫ్ పథకం ద్వారా అందుతున్న ఆర్థిక చేయూత ఎంతో అండగా వుంటుందని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. మంగళవారం చింతల్‌లోని తన నివాస కార్యాలయంలో సీ.ఎం.ఆర్.ఎఫ్ కింద మంజూరైన రూ.4 లక్షల విలువగల ఎల్.ఓ.సి పత్రాలను తాళ్లపల్లి అక్షయకు రూ.2 లక్షలు, సుజిత్ కుమార్ ఝాకు రూ.2 లక్షలు లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, పాక్స్ చైర్మన్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, ఉద్యమకారుడు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, గుబ్బాల లక్ష్మీనారాయణ, ఇస్మాయిల్, ప్రభాకర్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కె.డి నగర్‌లో నూతన డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్.కె.డి నగర్ కాలనీలో ప్రారంభమైన నూతన డ్రైనేజీ పైప్ లైన్ పనులను కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరివెన్నెల, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పాన్ షాపులపై పోలీసుల స్పెషల్ డ్రైవ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు పాన్ షాపుల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు. మంగళవారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ యు. చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సిబ్బంది ఆకస్మికంగా పాన్ షాప్ లను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా సమాజానికి, యువతకు కీడు చేసే పదార్థాలను అమ్మటం నేరమని తెలిపారు. షాపుల యజమానులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

## ఎల్ ఎన్ ఎస్ కాలనీలోని మంచినీటి సమస్యను పరిష్కరించిన మాజీ కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్ రెడ్డి

గండిపేట్ మేజర్ న్యూస్ ( జులై 01)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిహైదర్షకోట్ 16వ వార్డు ఎల్ ఎన్ ఎస్ కాలనీ ఏర్పడి సంవత్సరాల అవుతున్నా నేటికీ మంచినీటి సమస్య ఎవరు పరిష్కరించలేదని కాలనీవాసులు వెల్లడించారు.



బల్కంపేట ఎల్లమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. అమ్మవారి దర్శన కార్యక్రమం సీనియర్ నాయకులు మోహన్ యాదవ్, పార్టీ ఇతర నాయకులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# సంక్షేమ సంఘాల సమిష్టి కృషితోనే కాలనీల అభివృద్ధి

## బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్



కొంపల్లి, మేజర్ న్యూస్ః సంక్షేమ సంఘాలు సమిష్టిగా కలిసి ముందుకు వెళ్తేనే కాలనీల అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో 130–సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో ఇటీవల ఏర్పాటైన పాండు బస్తీ సంక్షేమ సంఘం సభ్యులు, కార్పొరేటర్ సురేష్ రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ విప్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్కొక్కరి కృషిని మించినది సమిష్టి కృషి అని, సంక్షేమ సంఘాల ఐక్యత, సహకారంతోనే కాలనీల్లో వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సంఘం సభ్యులు పరస్పర సమన్వయంతో పని చేస్తే అనేక అభివృద్ధి పనులను సులభంగా నెరవేర్చుకోవచ్చని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూతన సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉప్పర మీన్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీపతి సతీష్ కుమార్, కమ్మిలి నాగరాజు, ప్రధాన కార్యదర్శులు తమ్మిశెట్టి వరలక్ష్మి, మనుపడి సుకన్య, శ్రీశైలం యాదవ్, మహేష్, పాలేకర్ సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు బేతల రవీందర్, ఎం.డి. షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

### జీహెచ్ఎంసీకి రూ. 1 కోటి విలువ గల 10 మహీంద్రా జియో ఈవి వాహనాలు అందజేసిన ఎస్‌బిఐ





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన 70వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సామాజిక బాధ్యతగా (సి ఎస్ ఆర్ ) కింద ఎస్.బి.ఐ హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కి రూ. 1 కోటి వ్యయంతో 10 మహీంద్రా జియో ఈ వి వాహనాలను విరాళంగా అందించింది. మంగళవారం ఎస్బిఐ స్థానిక ప్రధాన కార్యాలయం, కోటి ప్రాంగణంలో ఎస్బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్. రాధాకృష్ణన్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ కు వాహనాల కీలు అందజేశారు.ఈ సందర్భంగా కమీషనర్ ఆర్వి కర్ణన్ మాట్లాడుతూ... స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు సిఎస్ఆర్ పద్దతి ద్వారా 10 వాహనాలను అందజేసినందుకు అభినందలు తెలిపారు. నగర ప్రజలకు మెరుగైన మరిన్నిసేవలు అందించదానికి ఈ వాహనాలు ఎంతగానో దోహద పడుత్తాయన్నారు. మిగతా సంస్థలు కూడా జిహెచ్ఎంసి కి సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ డిప్యూటీ జనరల్ మేనేజర్లు, జీహెచ్ఎంసీ అడిషనల్ కమీషనర్ రఘు ప్రసాద్, ఎస్.బి.ఐ అధికారులు, వెటర్నరీ డి.డి డాక్టర్ జె.డీ. విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అడ్డాగా ఎల్బీనగర్ నియోజకవర్గం

- డివిజన్ అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ
- ప్రజా పాలనలో ప్రజలకు మెరుగైన సేవలు
- మధు యాష్కి గౌడ్ ప్రత్యేక చొరవతో కార్యకర్తలో నయా జోష్
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ప్రజా పాలనలో ప్రజలకు సముచిత న్యాయం అందుతుం దని, ప్రజా అవసరాలను గుర్తించి ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి అన్నారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా మారిందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. గతంలో ఏనాడూ లేని విధంగా డివిజన్ అధ్యక్ష పదవులకు పోటీ తీవ్రతరం కావడమే అందుకు నిదర్శనం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వ ఆరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలకు నేడు మెరుగైన సేవలు అందుతున్నాయని, అదేవిధంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా ఎన్నికై కేవలం మాటలతోనే కాలయాపన చేస్తూ ప్రజా సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. పదవులు శాశ్వతం కావని, ప్రజాతీర్పును గౌరవిస్తూ నిత్యం నియోజకవర్గ ప్రజలతో మమేకమవుతూ అభివృద్ధికి కావలసిన నిధులను ప్రభుత్వం నుండి సమీకరిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న వ్యక్తి మధు యాష్కి గౌడ్ అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తకు దిశా నిర్దేశం చేస్తూ నియోజకవర్గంలో ప్రజా సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా కృషి చేస్తున్నారు అన్నారు. గతంలో ఏనాడు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుల పదవికి పోటీ ఉన్న దాఖలాలు లేవని, నేడు ఏకంగా 11 నియోజకవర్గాలకు 250 మంది ఆశావాహులు ముందుకు వచ్చి మధుయాష్కి గౌడ్ ఆధ్వర్యంలో పని చేయడానికి ఉత్సాహం చూపుతున్నారన్నారు. డివిజన్ అధ్యక్షుల పదవికి పైరవీలు చేయించుకుని పదవిని దక్కించుకోవాలని కొంతమంది ప్రయత్నాలు సాగిస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పకడ్బందీగా అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సఫలీకృతమైందన్నారు. ప్రతి పేదవాడికి పట్టెడన్నం పెట్టాలనే లక్ష్యంతో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందించే కార్యక్రమం ఒక విప్లవంగా కొనసాగుతుందన్నారు. మధుయాష్కి గౌడ్ ఆధ్వర్యంలో నేడు ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లో నయా జోష్ నెలకొందని, రానున్న ఎన్నికల్లో 11 డివిజన్లు కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవడం తథ్యమని ప్రవీణ్ రెడ్డి అన్నారు.

# చందాబాగ్‌లో సమస్యలు పరిష్కరించాలి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని చందాబాగ్, పివిఆర్ ప్లాజా, మనోరత్నం అపార్ట్మెంట్ తదితర ప్రాంతాల్లో సిసి రోడ్లు,డ్రైనేజీ పైపులైన్, త్రాగునీరు కనెక్షను సమస్యలను పరిష్క రించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మంగళవారం వారు, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజే యగా, ఆయన సానుకూలంగా స్పందించా రు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నేత మహ్మద్ ఉస్మాన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంశీముదిరాజ్, మారుతి ప్రసా ద్, స్వామి, దుర్గేష్, శ్రీధర్, షేక్ అల్లాభాషా తదితరులు పాల్గొన్నారు.



# వైద్యుల సేవలు వెలకట్టలేనివి

## కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి మేజర్ న్యూస్ : తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని వైద్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవాలు డాక్టర్లు అని కొనియాడారు. కరోనా కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని గుర్తు చేశారు. ప్రజారోగ్యం కోసం తమ కృషి మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉమాదీపిక, డాక్టర్ జోష్న, మదర్ సేవ సమితి ట్రస్ట్ ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సుభాష్, మహేష్ చారీ, తుకారాం, పెంటయ్య, గౌతమ్, కృష్ణ, షైబాజ్, ముంతాజ్ బేగం, ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రామచంద్ర రావుకు అభినందనలు తెలిపిన బ్రాహ్మణ ఐక్యవేదిక



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 1 : భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా ఎంపికైన రామచంద్రరావును బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ ఏవిఆర్ మూర్తి ఆధ్వర్యంలో మంగళవారం వారి స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏవిఆర్ మూర్తి మాట్లాడు తూ.. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా ఎంపిక కావడం బ్రాహ్మణులకే కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రానికి సరైన నాయకున్ని అధిష్టానం ఎంపిక చేసిందన్నారు . రామచంద్రరావు నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతమై అధికారం చేపట్టడానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో సంస్థ గౌరవాధ్యక్షుడు మురుకుంట్ల రాజేశ్వరశర్మ, కార్యనిర్వాహకధ్యక్షుడు పోపూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎంవి సోమేశ్వర్లు, మురళి, కృష్ణమాచా ర్యులు, సురేష్ , శిరీష, శైలజ, సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి.నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# వర్షాకాలం కాలంలో ఆరోగ్యంగా ఉండేందుకు సూచనలు

## డాక్టర్ అశ్విని ఆయాంగర్,సీనియర్ కన్సల్టెంట్ జనరల్ మెడిసిన్, అపోలో హాస్పిటల్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వర్షాకాలం చల్లదనాన్ని, ప్రకృతి అందాన్ని అందిస్తుంది. అయితే ఈ కాలంలో వాతావరణంలో తేమ పెరగడం వల్ల ఆరోగ్య సమస్యలు కూడా ఎక్కువ గా కనిపిస్తాయి.అందుకే, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అకస్మాత్తుగా మారే వాతావరణాన్ని శరీరం తట్టు కునే పరిస్థితిలో ఉండకపోవడంతో జ్వరాల బారిన పడుతున్నారు.తలనొప్పి,వాంతులు, విరోచనాలు, గ్యాస్ట్రిక్ వంటి జబ్బులతో ఇబ్బందులు పడుతున్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలు, మహిళలు ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇలాంటి విభిన్న వాతావరణంలో వైరస్ శక్తిని పుంజుకుని జనంపై దాడి చేసే అవకాశాలున్నాయి.ఈ సీజన్లో చురుకుగా వైరస్:ఎండ,వానలు ఇలా వాతావరణంలో విభిన్న పరిస్థితులు చోటుచేసుకోవడం వల్ల వైరస్ ప్రబలేందుకు అనుకూలంగా ఉంటుంది. తేమ వాతావరణంలో వైరస్ బలపడేందుకు అవకాశాలెక్కువ. ఒకసారి వర్షం పడి ఆగిపోతే వైరస్ ప్రభావం అంతగా ఉండదు. కానీ...ఒకే రోజు ఆగి ఆగి వర్షం పడడం వల్ల వైరస్ విజృంభించే అవకాశాలు న్నాయి. ముఖ్యంగా చల్లని వాతావరణం వైరస్ బలపడడానికి దోహద పడుతుంది.

ఇమ్యూనిటీ దెబ్బ తింటోంది.. ఒకవైపు కాలుష్యం మరోవైపు వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం వల్ల ఇమ్యూనిటీ దెబ్బ తింటోంది. ఈ కాలంలో వచ్చే ఇన్ఫెక్షన్ను తట్టుకునే శక్తి ఉన్న వారిలో కూడా శరీరంలో సత్తువ సన్నగిల్లు తోంది. వాతావరణంలో తేమ ఎక్కువ కావడంతో బ్యాక్టీరియా, వైరస్ విజృంభిస్తాయి.

**అప్రమత్తంగా లేకపోతే అనారోగ్యమే....** ఈ వర్షాలతో గుంతల్లో నీళ్లు నిలిచి ఉండడం వల్ల దోమలు పెరుగుతాయి. ఇవి డెంగీ, మలేరియా వ్యాధిని విస్త రింపజేస్తాయి. జ్వరం వచ్చి తగ్గుతుండడం, చలి, శరీరంలో నొప్పులు, తలనొప్పి వంటి లక్షణాలతో వ్యాధి ప్రారంభమవు తుంది. దోమ కాటు నుంచి కాపాడుకోగల్గితే మలేరియా, డెంగీ వ్యాధులు దరిచేరవు. ఈ కాలంలో ఇళ్ళల్లో దోమతెరలు వాడాలి. అలాగే పరిసరాలలో చిన్నచిన్న గుంతల్లో నీళ్ళు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఇళ్ళ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో డి.డి.టి. లాంటి పౌడర్లను చల్లడం అవసరం. వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండేందుకు సూచనలు: ఈ కాలంలో వాతావరణంలో తేమ పెరగడం వల్ల ఆరోగ్య సమస్యలు కూడా ఎక్కువ గా కనిపిస్తాయి. అందుకే, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు పాటించాలి. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు నివారణ చిట్కాలు: దోమల ద్వారా వచ్చే వ్యాధులు వర్షాల వల్ల నీరు నిల్వ ఉండడం వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా,ఫైలేరియా లాంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులు పెరుగుతాయి. ఇవి జ్వరంతో ప్రారంభమవుతాయి %-%శరీర దురద, కళ్ళు నొప్పి, జలుబు వంటి లక్షణాలు ఉంటాయి.నివారణ చిట్కాలు:దోమల నుండి రక్షణకు నెట్ లు,రిపెల్లెంట్లు,వేపరైజర్లు వాడండి పూర్తిగా చేతులు, కాళ్ళు కప్పుకునే దుస్తులు ధరించండి కూలర్లు,బర్రెలు,పూల కుండీలు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా చూడండి నీటి స్టోరేజ్ బర్రెలను మూతపెట్టి, తరచూ శుభ్రం చేయండినీటి ద్వారా వచ్చే వ్యాధులు: వర్షాకాలంలో కాలుష్యమైన నీరు, ఆహారం వల్ల హెపటైటిస్ ఎ, టైఫాయిడ్, కాలరా, జీర్ణ సమస్యలు వస్తాయి. జ్వరం,వాంతులు, విరేచనాలు పీత వంటి లక్షణాలు కనిపించవచ్చు.నివారణ చిట్కాలు: తినే ముందు, వండే ముందు చేతులు కడుక్కోవాలి పండ్లు, కూరగాయలను బాగా కడగాలి, బాటిల్డ్ లేదా ఉడికించిన నీటిని మాత్రమే త్రాగాలి,రోడ్డుపక్క ఫుడ్ స్టాళ్ల వద్ద తినకుండా ఉండాలి,హెపటైటిస్ ఏ, టైఫాయిడ్ టీకాలు వేయించుకోవాలి,గాలిలో వచ్చే ఇన్ఫెక్షన్లు వర్షకాలంలో తేమ ఎక్కువగా ఉండటంతో జలుబు,వైరల్ ఫీవర్,అస్థమా,సైనసైటిస్ సమస్యలు ఎక్కువవుతాయి. కోవిడ్ - 19 కూడా ఇంకా కొన్ని చోట్ల కనిపిస్తోంది. సాధారణంగా తేలికపాటి లక్షణాలతోనే ఉంటుంది,కానీ వృద్ధులు, పిల్లల్లో ఇది తీవ్రంగా ఉండొచ్చు. నివారణ చిట్కాలు: మోసంగా నీటికి గురికాకుండా జాగ్రత్తపడండి, గదులను పొడి, గాలి వచ్చేలా ఉంచండి,పోషకాహారం తీసుకోవాలి, సరిగా విశ్రాంతి తీసుకోవాలి, ఫ్లూ టీకా తీసుకోవాలని డాక్టర్ చెప్పినట్లయితే వేయించుకోవాలి,జ్వరం, దగ్గు ఉన్నవారికి దూరంగా ఉండండి, జ్వరం లేదా ఇతర లక్షణాలు ఉంటే ఆలస్యం చేయకండి రెండు రోజులకంటే ఎక్కువగా జ్వరం ఉంటేఅధిక వాంతులు,నీరసం విరేచనాలలో, మూత్రం లో రక్తం,తీవ్రమైన తలనొప్పి,కళ్ల నొప్పి (డెంగ్యూ ఉన్న ప్రాంతాల్లో అయితే జాగ్రత్త) శ్వాసకోశ సంబంధిత సమస్యలు, ఛాతీలో నొప్పి ఉంటే వెంటనే డాక్టర్ను సంప్రదించండి

# ఓపెన్ నేషనల్ టైక్వాండోలో గ్లెండేల్ విద్యార్థుల విజయం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ :గచ్చిబౌలిలో జూన్ 26న నిర్వహించిన ఓపెన్ నేషనల్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025లో హైదరాబాద్ సన్‌సిటీలోని గ్లెండేల్ అకాడమీకి చెందిన ఇద్దరు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను గెలుచుకున్నారు. అండర్-14 విభాగంలో 7వ తరగతి విద్యార్థిని రుమైసా ఖలీద్, అండర్-12 విభాగంలో 5వ తరగతి విద్యార్థి మొహమ్మద్ జయాన్ ఖలీద్ తమ నైపుణ్యంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.దేశవ్యాప్తంగా ఉన్న 350 మందికి పైగా పోటీదారుల మధ్య వీరిద్దరూ అద్భుత ప్రదర్శన చేశారు. ధైర్యం, క్రమశిక్షణ, పట్టుదలతో తమ ఈవెంట్లలో గెలిచి పాఠశాల కీర్తిని దేశవ్యాప్తంగా విస్తరించారు. ఇదే కాక మార్చిలో జరిగిన 13వ ఓపెన్ స్టేట్ ఇంటర్ స్కూల్ పోటీలు కూడా వీరిద్దరికి బంగారు పతకాలను అందించాయి.విద్యార్థుల విజయాన్ని అభినందించిన గ్లెండేల్ అకాడమీ సీనియర్ ప్రిన్సిపాల్ మధు ఖన్నా మాట్లాడుతూ, “వారి అంకితభావం, క్రీడా నైపుణ్యం పాఠశాల విలువలకు ప్రతిరూపం. ఈవిధంగా విద్యార్థులను శారీరక,



మానసికంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం” అని తెలిపారు.విజయం అనంతరం రుమైసా మాట్లాడుతూ, “ఈ విజయానికి నా శ్రమ, కోచ్‌ల ప్రోత్సాహమే కారణం. నా కల నెరవేరినందుకు ఆనందంగా ఉంది” అని వెల్లడించింది. జయాన్ ఖలీద్ స్పందిస్తూ, “టైక్వాండో నాకు ఎంతో ఇష్టం. ఈ విజయం మరింత సాధించాలనే స్ఫూర్తిని కలిగించింది” అని పేర్కొన్నాడు.ఈ విజయాలు మార్షల్ ఆర్ట్స్‌లో విద్యార్థుల అంకితభావాన్ని చూపే దృశ్యంగా నిలిచాయి. రాష్ట్రానికి, నగరానికి ఖ్యాతిని తెచ్చిన ఈ విద్యార్థులకు సమాజం అభినందనలు తెలుపుతోంది.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో సీహెచ్.భార్గవికి పీహెచ్‌డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: పార్కిన్సన్స్ డ్రగ్ డెలివరీలో సంచలనాత్మక పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని చెక్కిళ్ల భార్గవిని డాక్టరేట్ వరించింది. నాసిక లోపల పంపిణీ కోసం సూక్ష్మవాహకాల మోతాదు సూత్రీకరణ, మూల్యాంకనంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.రఘువీర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. పార్కిన్సన్స్ వ్యాధి చికిత్సలో కీలకమైన సవాలును డాక్టర్ భార్గవి పరిశోధన పరిష్కరిస్తుందని తెలిపారు. రక్త-మెదడు అవరోధం (బీబీబీ) అంతటా ప్రభావవంతమైన ఔషధ పంపిణీ, డోపమైన్ అగోనిస్ట్ అయిన పిరిబెడిల్ యొక్క ఇంట్రానాసల్ డెలివరీ కోసం నానోస్ట్రక్చర్డ్ లిపిడ్ క్యారియర్లను (ఎన్ఎల్సీ) అభివృద్ధి చేయడం ద్వారా ఆమె అధ్యయనం మెరుగైన ఔషధ ద్రావణీయత, పారగమ్యత,చికిత్సా సామర్థ్యాన్ని ప్రదర్శించింద న్నారు. అధునాతన క్వాలిటీ బై డిజైన్ (క్యూబీడీ) పద్ధతులను ఉపయోగించి ఆప్టిమైజ్ చేసిన నూతన నానోసస్పెన్షన్,సాలిడ్ లిపిడ్ నానో పార్టికల్స్ మెరుగైన మ్యూకోఅథెషన్, స్థిరత్వాన్ని చూపించడంతో పాటు సాంప్రదాయ పద్ధతులకు ఆశాజనకమైన నాన్-ఇన్వాసివ్ ప్రత్యామ్నాయాన్ని అందించినట్టు తెలిపారు. అధిక ఎన్ క్యాప్సులేషన్ సామర్థ్యం, నియంత్రిత విడుదల ద్వారా వర్గీకరించిన ఆమె సూత్రీకరణలు స్థిరమైన రక్తసాంద్రత, తగ్గిన దైహిక దుష్ప్రభావాల తో ఇన్ విట్రో,ఎక్స్ వివో ఫలితాలను కూడా సాధించాయన్నారు. ఇది క్లినికల్ అప్లికేషన్ కు ఉపకరిస్తుందని తెలియజేశారు. డాక్టర్ భార్గవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మైలురాయి డాక్టర్ భార్గవి అంకితభావం, శాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రతిబింబించడమే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం ఆరోగ్య సంరక్షణలో పరివర్తన పరిశోధన, ఆవిష్కరణలకు గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు.

# సమిష్టి కృషితోనే కాలనీ అభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : సంక్షేమ సంఘాల సమిష్టి కృషితోనే కాలనీ అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో 130-సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో ఇటీవల ఏర్పాటైన పాండు బస్తీ సంక్షేమ సంఘం సభ్యులు, కార్పొరేటర్ సురేష్ రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ని కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్కొక్కడి కృషికి మించినది సమిష్టి కృషి అని, సంక్షేమ సంఘాల ఐక్యత, సహకారంతోనే కాలనీల్లో వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సంఘం సభ్యులు పరస్పర సమన్వయంతో పని చేస్తే అనేక అభివృద్ధి పనులను సులభంగా నెరవేర్చుకోవచ్చని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూతన సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉప్పర మీన్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీపతి సతీష్ కుమార్, కమ్మిలి నాగరాజు, ప్రధాన కార్యదర్శులు తమ్మిశెట్టి వరలక్ష్మి, మనుపడి సుకన్య, శ్రీశైలం యాదవ్, మహేష్, పాలేకర్ సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు బేతల రవీందర్, ఎం.డి. షాకీర్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అమ్మ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి

## డాక్టర్ పి.వి.రవి శేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : మానవ కృషితోపాటు అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు యెల్లవేళలా భారతదేశ ప్రజలందరిపై ఉండాలని, వర్షాలు సంవృద్ధిగా కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రవిశేఖర్‌రెడ్డిని ఆలయ కమటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# కనుల పండువగా శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రసిద్ధి చెందిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో వేంచేసి యున్న శ్రీ జగన్నథ స్వామి రథయాత్ర మంగళవారం శ్రీ త్రిదండి భక్తి సౌరభ్ మహారాజ్ వారి సౌజన్యంతో అశేష భక్త సందోహం మధ్య వైభవంగా సాగింది. ఈ సందర్భంగా ఉదయం శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు, భజనల అనంతరము ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య పర్యవేక్షణలో చైర్మన్ శ్రీ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి ధర్మకర్తలు శ్రీ దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, జనుంపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, కుకునూరి గోపాల్ రెడ్డి, పూల నాగరాజు, కే. కవిత, ఓరుగంటి నరేష్, కొండ్ర సంతోష్ కుమాబు, ఎనుముల రవీందర్ రెడ్డి, యం. రాజేశ్వరి, ఆలయ అర్చక, ఎక్స్ అఫీషిఓ మెంబర్ అంబా ప్రసాదు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ జగన్నాథ స్వామి వారిపై భక్తితో కీర్తనలు పాడుతూ రథోత్సవంలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

బుధవారం
2 జూలై 2025

# కలుషిత నీటిని సరఫరాలపై జలమండలి అధికారులపై మండిపడ్డ హిమగిరి నగర్ కాలనీ వాసులు

– కిస్మత్పూర్ సెక్షన్ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ కార్యాలయం ఎదుట కలుషిత నీటితో నిరసన చేపట్టిన బాధితులునెలకు నాలుగు రోజులు మాత్రమే నీటి సరఫరా అది కూడా మురుగు నీరు




గండిపేట్, మేజర్ న్యూస్ (జూలై 01)కలుషిత నీటిని సరఫరా చేస్తూ తమ ప్రాణాలతో చెలగాటం వాడుతున్నారని జలమండలి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన హిమగిరి నగర్ కాలనీవాసులు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిమగిరి నగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా నీటి సరఫరా నిలిపివేసి. తిరిగి ఆదివారం నీటి సరఫరా చేశారని అది కూడా మురుగునీరు అని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ హిమగిరి నగర్ కాలనీ జలమండలి కార్యాలయం సమీపంలోని ఉంటుందన్నారు. కానీ దురదృష్టకరం ఏమిటంటే తమ కాలనీకి నెలకు నాలుగు రోజులు మాత్రమే మంచినీటి సరఫరా జలమండలి అధికారులు చేస్తారని అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు చెప్పిన ఫలితం లేకుండా పోయిందని తమ గోడును పట్టించుకునే వారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు . ఇది ఇలా ఉంటే చాలా కాలం తర్వాత ఆదివారం మంచినీరు సరఫరా అవుతుందని సంతోషంతో నీటిని పట్టే క్రమంలో దుర్వాసన రావడంతో నీటిని పరిశీలించగా. జలమండలి సరఫరా చేస్తున్న నీటిలో నుండి దుర్వాసన వస్తుందని ఒక్కసారిగా అవాక్కయ్యమన్నారు. తాము త్రాగే నీరు ఇంత కలుషితంగా సరఫరా ఇలా చేస్తారు అని ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తే వారు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని అసహనం వ్యక్తం చేశారు. దీంతో తమ కాలనీవాసుము అందరం కలిసి సోమవారం జలమండలి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. జలమండలి అధికారులకు ప్రజల ప్రాణాలు అంటే లెక్క చేయడం లేదని కేవలం నీటి బిల్లుల పై ఉన్న మమకారం స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయడంలో లేదని మండిపడ్డారు. కనీసం నెలకు నాలుగు సార్లు కూడా మంచినీటి సరఫరా చేయడం లేదని. సరఫరా చేస్తున్న కూడా కలుషితమైన నీటి ని సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినీటి బిల్లులు మాత్రం క్రమం తప్పకుండా నెలనెలా తమతో వసూలు చేస్తున్నారని అన్నారు. ఇటు మంచినీటి బిల్లులు కడుతూ తమకు నిత్యవసరాలకు జలమండలి సరఫరా చేస్తున్న నీరు సరిపోక వందలాది రూపాయలు పెట్టి వాటర్ ట్యాంక్ కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. అధికారుల తీరు మార్చుకొని రోజు విడిచి రోజు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జలమండలి కార్యాలయం ముట్టడి చేస్తామని తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ అండ్ కాలనీ అధ్యక్షులు శాంతి కుమార్, హిమగిరి నగర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రిలయన్స్ కాలనీలో రహదారుల నరకయాతన

## రోడ్లు వేయాలని అధికారులకు కాలనీ ప్రజల విన్నపం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 01):జల్ పల్లి మున్సిపాలిటీ రిలయన్స్, బృందావన్ కాలనీలో రహదారులు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి నాయకుడు షేర్ సింగ్ యోగి అన్నారు. సోమవారం ఆయన కాలనీ వాసులతో కలిసి రిలయన్స్, బృందావన్ కాలనీ పర్యటించారు. ఈ సందర్భంగా షేర్ సింగ్ యోగి మాట్లాడుతూ. రిలయన్స్, బృందావన్ కాలనీలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉంటే కాలనీ వాసుల మందరం ఇంటికి కొంత డబ్బులు జమ చేసుకొని రూ.29 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసుకొని డ్రైనేజ్ సమస్యను పరిష్కరించుకున్నామన్నారు.కానీ కాలనీలో రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన తెలిపారు. మున్సిపల్ అధికారులు కనీసం రోడ్లైన వేసి అభివృద్ధికి సహకరించాలని, విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. కాలనీలలో మంచినీటి సౌకర్యం లేదన్నారు. విద్యుత్తు స్తంభాలు లేవన్నారు. కాలనీలో 80శాతం ఇంటి టాక్స్ లు కడుతున్నా మున్సిపల్ అధికారులు ఎలాంటి వసతులు కల్పించడం లేదన్నారు. ముఖ్యంగా ప్రతిరోజు దేవుడు దర్శనం కోసం కాలనీలలోని ఆలయాలకు వెళ్ళినప్పుడు



అస్థవ్యస్థంగా రహదారులు ఉండడంతో భక్తులు తీవ్ర అసహానికి గురవుతున్నారని తెలిపారు.రహదారులు అస్తవ్యస్తంగా ఉండడంతో వాహన దారులు కిందపడి ప్రమాదాలు గురవుతున్నారన్నారు. వృద్ధులు, బడికి వెళ్లే చిన్నారులు రహదారులలో నడవలేని పరిస్థితి ఉందన్నారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని త్వరలో కాలనీల సమస్యలపై ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్ ను, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ ను కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు.

# కళ్యాణలక్ష్మి పథకంపై ఇంత అలసత్వమెందుకు..!

- మాడ్గుల మండల వ్యాప్తంగా 2022 నుండి పెండింగ్‌లో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ దరకాస్తులు
- అధికారులు నిర్లక్ష్య వైఖరితో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ ఏఎమ్‌సి మాజీ చైర్మన్ అసహనం
- ఈనెల రెండో వారంలో వైద్యా ఆరోగ్యశాఖమంత్రి పర్యటన వరకు లబ్ధిదారులందరికి చెక్కులు జారిచేయాలని తహసీల్దార్‌ను కోరిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 01): దేవుడు కరుణించినా.. పూజారీ కనికరించలేదన్న చందంగా కొందరు అధికారుల అలసత్వం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరడం లేదని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తహసీల్దార్ వినయ్‌సాగర్‌తో అసహనం వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఇతర మండలాల్లో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం చెక్కులు జారీ అవుతుండగా మాడ్గుల మండలంలో గత మూడేండ్ల కాలంగా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలకు దరకాస్తు చేసుకున్న పేదలకు ప్రభుత్వం ద్వారా ఎందుకు చెక్కులు మంజూరు కావడం లేదని, పేదలను ఇబ్బందికి గురిచేయడం సరైంది కాదని ఆయ పేర్కొన్నారు. మాడ్గుల మండల వ్యాప్తంగా 2022 నుండి ఇప్పటివరకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం లబ్ధిదారుల దరకాస్తులు పెండింగ్‌లో ఉండడంపై మంగళవారం ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తహసీల్దార్ వినయ్‌సాగర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాడ్గుల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను 30 పడకల ఆసుపత్రి స్థాయిపెంపుకు సంబంధించి ఈనెల రెండో వారంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాచే శంఖుస్థాపన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి, షాదిమెబారక్ పథకం లబ్ధిదారులకు చెక్కులు జారీచేసేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్‌ను భట్టు కిషన్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 2022 సంవత్సరంలో పది లోపు దరకాస్తులు పెండింగ్‌లో ఉండగా 2023 నుండి 2024 వరకు వచ్చిన 255 దరకాస్తులను విచారణ చేసి ఉన్నతాధికారులకు పంపడం జరిగిందని, ఇటీవల 80 దరకాస్తులు రాగా వాటిని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సిఫారస్ కొరకు పంపుతున్నట్లు తహసీల్దార్ వినయ్‌సాగర్ ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌కు వివరించారు. కార్యాలయంలో సిబ్బంది కొరత, వర్క్‌లోడ్ మూలంగా కొంత జాప్యం జరిగినప్పటికి తాను బాధ్యతలు చేపట్టిన మూడు నెలల్లోనే కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం లబ్ధిదారుల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించినట్లు చెప్పారు. బికెఆర్ తహసీల్దార్‌ను వివరాలు అడిగిన సమయంలో ఆయన వెంట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఏర్పుల తిరుపతయ్య, ఎల్.ఎన్.రెడ్డి, పులి కృష్ణ,, తోలు తిరుపతయ్య, వివిధ గ్రామాల బాధితులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# తల్లి అదృశ్యంపై కొడుకు ఫిర్యాదు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 01):తల్లి అదృశ్యంపై కొడుకు ఫిర్యాదు చేసిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో నివాసముంటున్న ఉప్పుతెల్ల బాలు, తన తల్లిదండ్రులకు ఏకైక కుమారుడు. అతని తండ్రి చిన్నతనంలోని మరణించాడు. అతని తల్లి ఉప్పుతెల్ల కవిత (38) శ్రీరామ కాలనీలో ఓ ఇంట్లో పనిచేస్తుంది. గత నెల 30న మధ్యాహ్నం 1: గంటలకు బాలు తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అతని తల్లి ఇంట్లోనే ఉంది. అదే రోజు రాత్రి 8 గంటలకు బాలు మేల్కొని చూడగా తన తల్లి ఇంట్లో కనిపించలేదు. దీంతో అతను తన తల్లి గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీలభ్యం కాకపోవడంతో ఉప్పుతెల్ల బాలు పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే తన తల్లి తెలుగు భాష మాత్రమే మాట్లాడుతుందని, గతంలో రెండు సార్లు తన తల్లి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి వచ్చేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అతని ఫిర్యాదు మేరకు ఎస్సై లక్ష్మయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మీ సేవలకు వీడ్కోలు

## పారిశుద్ధ్య కార్మికుల పదవీ విరమణ సత్కారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 01):జల్ పల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుల సేవలను వెలకట్టలేము, వారి ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా పనిచేసి, వారి సేవలకు నేటితో వీడ్కోలు పలికారు. జల్ పల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న చామ నరసమ్మ, యంజాల పోచమ్మ, యంజాల అమృత, మంద పెంటయ్య నేటితో పదవి విరమణ పొందారు. ఈ మేరకు మున్సిపల్ శానిటేషన్ అధికారి ఎం శ్రీనివాస్, పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మరాఠా భవన్ లో పదవి విరమణ పొందిన పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులుగా వారు చేసిన సేవలు మరువలేనివన్నారు. క్రమం తప్పకుండా విధులు నిర్వహిస్తూ, మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచి, సమాజానికి వారి సేవలను తెలియజేశారన్నారు. అధికారులు పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి తగిన ఫలితం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి సుదర్శన్, బిల్ కలెక్టర్లు, పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ వైద్యులను అవార్డులతో సత్కరించిన లయన్ డా. ఎస్.పి. భారతి




సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ః గౌతంనగర్ లయన్స్ క్లబ్, ఎస్.ఆర్.ఆర్. చారి టెబుల్ ట్రస్ట్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగ ళవారం చిక్కడపల్లిలోని శ్రీత్యాగ రాయ గాన సభలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా లయన్ డా. ఎస్.పి. భారతి పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి, ప్రముఖ వైద్యులను ఘనంగా సత్కరించి, అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డా. ఎస్.పి. భారతి మాట్లాడుతూ సమాజంలో పూర్వ కాలంనుంచి వైద్యులకు ఎంతో పేరు,ప్రఖ్యాతలు ఉన్నాయని,వైద్యులు దేవుడి దూతలుగా తమవంతు పాత్ర నిర్వహించి, ప్రాణ ప్రాయస్థితిలోనున్న రోగులకు పునర్ జన్మను పోషించడంలో డాక్టర్లు ఎంతో కీలక పాత్రను పోషిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ఈ సందర్భంగా డా. ఎస్.పి. భారతి ప్రత్యేకంగా వైద్య రత్న అవార్డు గ్రహీతలు అయిన డా. జె. ప్రదీప్‌కుమార్,డా. షరీఫ్ ఖాన్షా,డా. కొండపల్లి అపర్ణ,డా. నవీన్ సింగ్ ఠాకూర్‌లను ప్రత్యేకంగా శాలువాకప్పి పూల దండవేసి, కిరిటధారణచేసి,అవార్డు మెమెంటోను అందజేసి ఘనంగా సత్కరిం చారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాదు డాక్టర్స్ ఫోరం సంయుక్తంగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలోని ఎర్త్ అండ్ స్పేస్ సైన్స్ విభాగపు కాన్ఫరెన్స్ హాలులో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ %దీ. జ%. రాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య %దీ. రావు, డాక్టర్ రవి ఆండ్ర్యూస్, అపోలో హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగాధిపతులు హాజరై మాట్లాడుతూ మన దేశంలో 1991జూలై 1వ తేదీ నుండి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం %దీ. జ%. రాయ్ జన్మదినాన్ని ఒక ప్రత్యేకమైన నినాదంతో వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తుందన్నారు. ఈ సంవత్సరం నినాదం ముసుగు ధరించి సంరక్షకులను కాపాడండి అని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ప్రజల జీవితాలకు, సమాజాలకు వైద్యులు చేసే అమూల్యమైన సేవలను గుర్తించి కృతజ్ఞతలు చెప్పడమేనని అన్నారు.ఈ సందర్భంగా ఆరోగ్య సంరక్షణపై అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి చుట్టు ప్రక్కల ఉన్న వివిధ ప్రభుత్వ, ప్రయివేటు హాస్పిటల్స్ లో పనిచేస్తున్న 35 మంది వైద్యులకు డాక్టర్ %దీ. జ%. రాయ్ పురస్కారాలు అందజేశారు. షేక్ హమీద్ పటేల్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దివేష్ నిగమ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్, హైదరాబాదు డాక్టర్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ కెప్టెన్ రవీంద్రకుమార్, ప్రొఫెసర్ చక్రవర్తి, డాక్టర్ రాజేష్ రెడ్డి (సిటిజన్ హాస్పిటల్), యూనివర్సిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది, వివిధ హాస్పిటల్స్ ప్రతినిధులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, విజయలక్ష్మి, జనార్ధన్, %జష్ట్ర%. వెంకటేశ్వరరావు, రావు, శివరామకృష్ణ, బాలరాజు, ఉమా చంద్రశేఖర్, వాణి సాంబశివరావు, %ూ%. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ సేన రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి రామచంద్రనాయక్ చౌహాన్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సేవలాల్ సేన రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సేవలాల్ సేన రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సభావత్ రామచంద్ర నాయక్ చౌహాన్ పిలుపుని చ్చారు. న్యూస్ సేవాలాల్ సేన సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూన్ 28 , 29 తేదీన హైదరాబాద్ ఉప్పల్ రామంతపురం ప్రగతి నగర్ లో జరిగే సేవాలాల్ సేన రాష్ట్ర స్థాయి సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన కార్యదర్శి రామచంద్రనాయక్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ రాష్ట్ర కార్యాలయం నుండి మాట్లాడుతూ గిరిజనులు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని దానికి అనుగుణంగా సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా సేవాలాల్ సేన రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాల్లో సేవాలాల్ సేన సైనికులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యం : బండి రమేష్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లిలో ఉన్న నల్లచెరువులో కోట్ల రూపాయలతో ప్రభుత్వం ఇటీవల సుందరీ కరణపనులను చేపట్టింది. ఇక్కడ జరుగుతున్న పనుల తీరును రమేష్ స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలను ప్రభుత్వం తీసుకోదన్నారు. నల్ల చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని వాకింగ్ ట్రాక్, జాగింగ్ ట్రాక్, గ్రీనరీ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇక్కడ ఉన్న నాయకులు చెరువులు, నాళాలు, ఎఫ్టిఎల్ ప్రాంతాలను దొంగ డాక్యుమెంట్లు సృష్టించి కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. 33 ఎకరాలు ఉన్న ఈ చెరువు ప్రస్తుతం చాలా వరకు కబ్జాకు గురైందని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉన్న చెరువునైనా కాపాడాలని ఉద్దేశంతో ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఎఫ్టిఎల్ పరిధిలో ఎవరికైనా నిజంగా డాక్యుమెంట్స్ ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. హైడ్రా కమిషనర్ గతంలో చెరువును పరిశీలించి కబ్జాకు గురైనట్లు



ధ్రువీకరించారు. నియోజకవర్గ పరిధిలోని చెరువులను ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టిన అధిష్టానం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టిన అధిష్టానం.. అందులో భాగంగా జులై 4న హైదరాబాద్లో కాంగ్రెస్ పార్టీ సభ నిర్వహిస్తున్నట్లు, ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరై.. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీని పటిష్ఠం చేయడానికి అవసరమైన చర్యలపై ఆయన దిశానిర్దేశం చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. మంగళవారం గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అధ్యక్షతన మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ నెల జులై 4న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన సందర్భంగా లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించే గ్రామ స్థాయి అధ్యక్షుల సమ్మేళనంలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ లు, నియోజకవర్గం ఇంచార్జ్ లు, జిల్లా టీపీసీసీ ఇంచార్జ్ లు, జిల్లా కాంగ్రెస్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# సమాజానికి సేవలు అందించడంలో రాందేవ్ రావ్ ఆసుపత్రి ముందంజ

## మేనేజింగ్ డైరెక్టర్ కమలా డాక్టర్ కమలాకర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్: సమాజానికి మెరుగైన వైద్య సేవలు అందించడంలో రాందేవ్ రావు ఆసుపత్రి ముందుంటుందని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ అన్నారు. వైద్యుల దినోత్సవ సందర్భంగా పలువురు వైద్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ సామాన్యుడికి వైద్య సేవలు అందించడంలో రాందేవ్ రావు ఆసుపత్రి ఎప్పటికి ముందుంటుందన్నారు. రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు మాట్లాడుతూ వైద్యరంగంలో విశేష సేవలు అందిస్తున్న డాక్టర్ తో పాటు తమ ఆసుపత్రిలో పనిచేస్తున్న 115 మంది డాక్టర్లు రాందేవ్ రావ్ ఆసుపత్రి నందు పనిచేయుచున్న వైద్యులందరికి వైద్యుల దినోత్సవ శభాకాంక్షలు తెలిపారు. ఈ 2025 సంవత్సరం నినాదం అనే నినాదం తో వైదలందర్నీ ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమనికి అదునపు ఆకర్షణగా ప్రముఖ రేఖి తెరేపిస్ట్ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ వన్నె తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమం లో రాందేవ్ రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ ని, ప్రముఖ స్త్రీ నిపుణురాలు ఛాయాదేవి ఇతర వైద్యులను సత్కరించడం జరిగింది. అందరికి ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉంటే, కుటుంభం, కుటుంంబం తో పాటు సమాజం, సమాజం తో పాటు ఊరు, ఊరు తో పాటు దేశం కూడా ఆరోగ్యం గా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సమాజానికి మరింత చేరువయ్యే సేవలను రాందేవ్రావు ఆసుపత్రి ప్రారంభించినట్లు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సంస్కృతి నుండి ప్రెసిడెంట్ లయన్ సుష్మ, సుజాత సూర్యారాజు పాల్గొన్నారు. **ఆదరణ ఫౌండేషన్ఆ ఆధ్వర్యంలో...** ఆదరణ ఫౌండేషన్ ఫౌండేషన్ అధ్యక్షులు ఆరిగెల రఘునాథ్ బాబు, జగన్ ఎర్రవెల్లి, పెరి ప్రసాద్, తెల్ల హరికృష్ణ, నరేంద్ర లు పాల్గొని వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# ఎంఎల్ఏ మార్నింగ్ వాక్



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్.బి.నగర్ నియోజక వర్గం మన్సూరా బాద్ డివిజన్ పరిధిలోని అనిత నగర్లో ఎంఎల్ఏ సుధీర్ రెడ్డి కాలనీ వాసుల తో కలిసి మంగళవారం మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు వివిధ సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. పార్కుల ఆధునీకరణ అవసరాన్ని సూచించారు. ఒక పార్క్ కాంపౌండ్ వాల్ కూలిపోయిన విషయం తెలియజేస్తూ, వెంటనే దానిని పునర్నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అంతేగాక బి.టి. రోడ్ల స్థానంలో బ్లాక్ టాప్ రోడ్లు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలంలో ఇంట్లోకి వరద నీరు ప్రవేశిస్తున్నదని, ఔట్లెట్ల లేమి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పందిస్తూ పార్కుల ఆధునీకరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్ల నిర్మాణం విషయంలో సంబంధిత అధికారులతో చర్చించి పనులు ప్రారంభిస్తామన్నారు. వర్షపు నీటి నిర్వహణ కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని వెల్లడించారు. నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, భాస్కర్ చారి, బాబూరావు, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సహానా సిస్టమ్ లిమిటెడ్‌కు చర్చలకు ఆహ్వానం

SAHANA system limited

అమీర్ పేట,మేజర్ న్యూస్:సహానా సిస్టమ్ లిమిటెడ్ కు రాయల్ థాయ్ ప్రభుత్వం నుండి ఆర్థిక పర్యావరణ వ్యవస్థ మెరుగుదల ప్రతిపాదనపై అధికారిక ఆమోదం మరియు సులభతరం చేసిన చర్చలకు ఆహ్వానం అందిందని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.అత్యాధునిక ఐటీ సర్వీస్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ యొక్క విశిష్ట ప్రొవైడర్ అయిన సహానా సిస్టమ్ లిమిటెడ్ థాయిలాండ్ ఆర్థిక పర్యావరణ వ్యవస్థకు సంబంధించి దాని వ్యూహాత్మక నిశ్చితార్థంలో గణనీయమైన మరియు అధికారిక పురోగతిని ప్రకటించడానికి సంతోషంగా ఉంది.చెల్లింపు మౌలిక సదుపాయాల వ్యూహాత్మక మెరుగుదల మరియు ఆర్థిక చేరిక యొక్క విస్తృత పురోగతి కోసం సహానా యొక్క సమగ్ర ప్రతిపాదనను అధికారికంగా అంగీకరిస్తూ,రాయల్ థాయ్ ప్రభుత్వం యొక్క ఆర్థిక మంత్రిత్వ శాఖ నుండి కంపెనీకి ఒక సమాచారం అందింది.పైన పేర్కొన్న అధికారిక ఉత్తరప్రత్యుత్తరాలు సహానా యొక్క చురుకైన ఆసక్తికి ప్రశంసలను వ్యక్తపరుస్తాయని, మరియు రాయల్ థాయ్ ప్రభుత్వ విస్తృత వ్యూహాత్మక లక్ష్యాలతో ఈ చొరవ యొక్క అమరికను స్పష్టంగా ధృవీకరిస్తాయన్నారు.ముఖ్యంగా జాతీయ ఆర్థిక వృద్ధికి సమగ్ర స్తంభాలుగా డిజిటల్ మౌలిక సదుపాయాల బలోపేతం మరియు ఆర్థిక చేరిక విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వడం.ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారికంగా ప్రతిపాదిత సమావేశానికి దాని అనుకూలతను సూచించింది.ఈ రాబోయే నిశ్చితార్థం సమర్థ అధికారులకు ప్రత్యక్ష రిఫెరల్ లేదా కనెక్షన్‌ను సులభతరం చేయడానికి ఉద్దేశించబడింది,తద్వారా సహానా ప్రతిపాదన విషయ నిపుణులచే నిశితంగా పరిశీలించబడుతుందని నిర్ధారిస్తుంది.ఇంకా ఈ సమావేశం కోసం లాజిస్టికల్ ఏర్పాట్లు క్రమబద్ధీకరించబడతాయని,వీలైనంత త్వరగా సహానాకు తిరిగి వస్తామని కమ్యూనికేషన్ నిర్ధారిస్తుంది.

## ఈఎస్సీఐలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న పొన్నం

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):భారత ఇంజినీర్ల సంస్థకు చెందిన స్వయం పాలిత సంస్థ అయిన ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా లో కొత్తగా నియమితులైన అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ల కోసం ప్రాథమిక శిక్షణ కార్యక్రమం ప్రారంభించనున్నారు.

ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరవ్వడానికి ఈఎస్సీఐ డైరెక్టర్ డా. జి. రమేశ్వర్ రావు (ఎఫ్ ఐ ఈ) మరియు ఎష్టి పి సెల్ హెడ్ ఇంజి. సాయి కిషోర్ అందించిన ఆహ్వానాన్ని ఆమోదించారు. ప్రారంభోత్సవం జూలై 14, 2025 న

ఈఎస్సి ఐ క్యాంపస్, సెంచరీ కన్వెన్షన్ సెంటర్, హైదరాబాద్ లో జరగనుంది. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రవాణా నియంత్రణ, రోడ్డు భద్రత, మరియు నిబంధనల అమలులో తాజా సమాచారం, నైపుణ్యాలు మరియు ఉత్తమ పద్ధతులపై అవగాహన పొందనున్నారు. ప్రజాసేవలో నైపుణ్యం, సామర్థ్యాభివృద్ధికి ఈఎస్సి ఐ చేస్తున్న కృషిలో ఇది మరో మైలురాయి. రవాణా శాఖ నుండి సీనియర్ అధికారులు మరియు సంబంధిత రంగంలోని నిపుణులు ఈ శిక్షణలో పాల్గొననున్నారు.




# ఉత్కంఠ పోరుతో ముగిసిన హైదరాబాద్ సూపర్ లీగ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:శ్రీనిధి డెక్కన్ ఎఫ్ సి సమర్పణలో,హైదరాబాద్ లిటిల్ స్టార్స్ సాకర్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన "హైదరాబాద్ సూపర్ లీగ్ 2025" ఉత్కంఠ పోరుతో ముగిసింది. ఈ సూపర్ లీగ్ హై-ఎనర్జీ ఫైనల్స్ సబ్-జూనియర్ ఎస్3,జూనియర్ ఎస్5 విభాగాలలో జట్టుకృషి,ప్రతిభతో నిజమైన ఫుట్‌బాల్ స్ఫూర్తిని ప్రదర్శించింది.

సబ్-జూనియర్ ఎస్3 ఫైనల్‌లో,వారియర్స్ ఎఫ్ సి అద్భుతమైన పెనాల్టీ షూటౌట్‌లో ఎఫ్ కె స్టార్స్ ఎఫ్ సి ని ఓడించింది.జూనియర్ ఎస్5 ఫైనల్‌లో ఎఫ్ కె స్టార్స్ ఎఫ్ సి - ఐఈఏ ఎఫ్ సి పై 3-0 తేడాతో అద్భుతమైన విజయంతో ఆధిపత్యం చెలాయించింది.రేహాన్, జోహైర్,ఒమర్ గోల్స్ సాధించగా,ముదస్సిర్ మైదానంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యాడు.హైదరాబాద్ సూపర్ లీగ్ వ్యవస్థాపకుడు,హైదరాబాద్ లిటిల్ స్టార్స్ సాకర్ అకాడమీ సీఈఓ మొహమ్మద్ ఫైజ్ ఖాన్ దార్శనికతతో ఈ టోర్నమెంట్ జరిగింది. అట్టడుగు స్థాయి ఔత్సాహిక ఫుట్‌బాల్ క్రీడాకారులకు అవకాశాలను సృష్టించడంలో అకాడమీ అద్భుతమైన శక్తిగా మారింది.అంతేకాకుండా ఇండియా ఖేలో ఫుట్‌బాల్,శ్రీనిధి డెక్కన్ ఎఫ్ సి వంటి అగ్ర సంస్థలతో భాగస్వామ్యం కలిగి ఉంది.హైదరాబాద్ సూపర్ లీగ్ 2025 అద్భుతంగా రాణిస్తున్న ఫుట్‌బాల్ ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా ఇంతింతై నగరంలో పెరుగుతున్న ఫుట్‌బాల్ సంస్కృతిని బలోపేతం చేస్తూ,దేశంలో యువత క్రీడలకు సరి కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుంది.

# ఎమ్మెల్యే సహకారంతో కలకొండ జడ్‌పిహెచ్‌ఎస్‌లో అభివృద్ధి పనులు చేపడ్తాం

▶▶ గ్రామస్థుల వినతిపై స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి ఆదేశాల మేరకు ఎంఇఓ, మాజీ సర్పంచ్, గ్రామస్థులతో కలిసి పాఠశాలను సందర్శించిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి

▶▶ పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణానికి, భవన మరమ్మత్తు పనులు, మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు కృషిచేయడం జరుగుతుందని హెచ్‌ఎంకు బికెఆర్ హామి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 01): మాడ్గుల మండలం కలకొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని ఇటీవల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించిన నేపథ్యంలో పాఠశాలలో నెలకొన్న సమస్యలు తెలుసుకోవడానికి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం మండల విద్యాధికారి సర్దార్‌నాయక్, కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, గ్రామస్థులతో కలిసి ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి కలకొండ జడ్‌పిహెచ్‌ఎస్‌ను సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు, పాఠశాల భవనం, తరగతిగదులకు మరమ్మత్తులు అదేవిధంగా విద్యార్థుల తాగునీటి అవసరాల నిమిత్తం మినరల్ వాటర్ ప్లాంట్ అవసరమున్నట్లు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతి నర్సరీ ఉన్నందున చీడపురుగులు, విషసర్పాలు వస్తున్నాయని, వెంటనే నర్సరీని పాఠశాల ఆవరణ నుండి వేరేచోటికి మార్చేలా చూడాలని కోరారు. దీంతో స్పందించిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి పాఠశాల ఆవరణను పరిశీలించి మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, పాఠశాల తరగతిగదులు, భవనానికి మరమ్మత్తులు చేపట్టేలా, మరుగుదొడ్లు , మూత్రశాలల నిర్మాణానికి కృషిచేస్తామని ఆయన వారికి హామి ఇచ్చారు. అదేవిధంగా పాఠశాలలో తాగునీటి ఇబ్బందుల తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి బోర్‌కు కనెక్షన్ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న పల్లె ప్రకృతివనంమూలంగా చెత్తా చెదారం పెరుగుతున్నదని పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు బికెఆర్ దృష్టికి తేవడంతో వెంటనే ఉపాధిహామి కూలీలతో పల్లెప్రకృతివనం చెట్ల కింద శుభ్రం చేయించేలా మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ఏపిఓ నర్సింగ్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావును కలిసిన కార్పొరేటర్లు నాయకులు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్.రాంచం దర్ రావు ఎన్నికైన సందర్భంగా మంగళవా రం తుర్కయంజాల్ వేదా కన్వెన్షన్ లో అభి నందన సభ జరిగింది. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆదేశాల మేరకు ఈ సభకు మౌలాలి, నేరేడ్ మెట్ డివిజన్ ల కార్పొరే టర్లు గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్, కొత్తపల్లి మీనా రెడ్డి, బీజేపీ సీనియర్ నాయ కులు మేకల మోహన్ యాదవ్, వెంకటేష్ ముది రాజ్ తరలి వెళ్లి నూతన అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావును కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టర్ పట్టాభిరామ్ మృతి పట్ల సంతాపం తెలిపిన హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ

హైదరాబాద్, మేజర్ న్యూస్: డాక్టర్ పట్టాభిరామ్ మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రయ తీవ్ర సంతాపాన్ని తెలియజేసారు. ఒక ఇంద్రజాలికుడుగా, విద్యార్థులకు, యువ కుటుంబాలకు వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా పట్టాభిరాం వివిధ రాష్ట్రాలకు చెందిన కొన్ని లక్షల మంది జీవితాలను నిలబెట్టారని వారి సేవలను బండారు దత్తాత్రేయ గుర్తుచేసుకున్నారు. వారు రాసిన 'కష్టపడి చదవద్దు - ఇష్టపడి చదవండి', 'మైండ్ మేజిక్', గుడ్ పేరెంట్' వంటి డజన్లకొద్దీ పుస్తకాలు తెలుగు యువత జీవితాలకు శాశ్వతమైన దిక్సూచిలని, తెలుగుజాతి గర్వించదగిన డాక్టర్ పట్టాభిరామ్ మరణంతో వ్యక్తిత్వ వికాస రంగంలో ఒక శూన్యం ఏర్పడిందని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. డాక్టర్ పట్టాభిరామ్ గారి మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ , వారి కుటుంబ సభ్యులకు ఈ కష్టకాలంలో మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు బండారు దత్తాత్రేయ తెలియజేసారు.

## మానవత్వం చాటుకున్న బాలాపూర్ పోలీసులు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 01):బాలాపూర్ పోలీసులు మానవత్వం చాటుకున్నారు. విది నిర్వహణలో ఉన్న బాలాపూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన పెట్రోల్ వాహన ఇన్చార్జ్ నరేంద్ర కుమార్, వెంకటేష్ ఇద్దరు పిల్లలను పాఠశాలలో చేర్పించి మానవత్వం చాటుకున్నారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ లోని పెట్రోల్ వాహన బృందానికి బాలాపూర్ గ్రామం నుండి డయల్ 100 ద్వారా కాల్ వచ్చింది. బాలాపూర్ ప్రాంతంలో నివాసముంటున్న భార్గవి(35)కి 12 సంవత్సరాల బాలుడు సారధి , 11 సంవత్సరాల మేఘ శ్రీ అమ్మాయి ఉన్నారు.ఆమె భర్త రెండు సంవత్సరాల క్రితం మరణించాడు.దీంతో భార్గవి మానసికంగా బాధపడుతూ,ఆర్థిక సమస్యల కారణంగా తన ఇద్దరు పిల్లలను పాఠశాలలకు పంపలేకపోయింది. విషయం తెలుసుకున్న పెట్రోల్ కార్ ఇన్చార్జి నరేందర్ అతని బృందం వెంటనే స్పందించి బాలుడిని జిల్లా పరిషత్ పాఠశాలలో 6వ తరగతిలో చేర్పించారు. బాలికను బాలాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతిలో చేర్పించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాంచందర్ రావ్‌ని కలిసిన బుక్క వేణుగోపాల్

శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 01) 5 : బీజేపీ తెలం గాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ సీనియర్ నాయకులు ఎన్. రాంచందర్ రావు ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్ వేద కన్వెన్షన్ లో పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ పాల్గొని బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుల రాంచందర్ రావ్ ని లువాతో సన్మానించి పూల గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నానవల్ల కుమార్ యాదవ్, బీజేవైఎం శంషాబాద్ మండల అధ్యక్షులు బుక్క ప్రవీణ్ కుమార్, ఎలాగని నగేష్ గౌడ్, కనకమామిడి కిట్టు, శివ, కమల్ ఆనంద్, ప్రవణ్ తదితరులు పాల్గొన్నారు.